


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 5, సెప్టెంబర్, 2025

# ఉద్యోగం ఖరీదు లక్ష 20 వేలు..?

- ఆలస్యంగా వెలుగులోకి ఘటన
- అవుట్ సోర్స్ ఉద్యోగి నిర్వాకం
- వాపోతున్న బాధితులు

అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వరావుపేట పట్టణంలో ఒక ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన ప్రజలు అనునిత్యం సంచరించే ప్రజలతో ప్రత్యేక బంధం ఉన్న ప్రభుత్వ కార్యక్రమాల సంస్థ లో ఒక ఔట్సోర్స్ కాంట్రాక్టు ఉద్యోగి సాటి ఉద్యోగులను దోచుకునే ప్రయత్నానికి తెరతీశాడు. సంస్థలో ఒక కార్యకలాపం నిమిత్తం తాత్కాలికంగా మరమ్మత్తుల నిమిత్తం హాజరైన ప్రైవేట్ పనిచేయు వ్యక్తిని కలసిన కాంట్రాక్టు ఉద్యోగి ఈ సంస్థలో నువ్వు చేసే మరమ్మత్తుల పని కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం ఖాళీగా ఉన్నదని, ఉద్యోగంలో చేరి, నువ్వే ఈ ఉద్యోగం నిర్వర్తించటానికి రూ 1లక్ష 20వేలు డబ్బులు చూసుకున్నట్లయితే ఉద్యోగం నీకే వచ్చేలాగా చేస్తానని ప్రశాంతంగా ఈ ఉద్యోగంలో చేరితే నీకు నెల నెల జీతం వస్తుందని నమ్మబలికాడు.

2లో



# ఎఫ్‌బిఓపై దాడి జరిగిన ఘటనపై ఎఫ్ఆర్ఓ,ఎస్సై సమగ్ర విచారణ


సూర్య
04 Sep 2025 - Page 1
ఫారెస్ట్ బీట్ అధికారినిపై
గొత్తి కోయ మహిళ దాడి

3లో

- సూర్య కథనానికి జిల్లా అటవీ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశం
- గుత్తి కోయల ఆవసాలను పరిశీలించిన ఎస్సై రవి,ఎఫ్ఆర్వో ప్రసాదరావు
- అధికారుల రాకను గమనించి పరారైన గుత్తి కోయలు
- ఘర్షణ జరిగిన ప్రాంతంలో పర్యటించి వివరాల నమోదు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - గత ఆగస్టు 29వ తేదీన శుక్రవారం ఫారెస్ట్ బీట్ అధికారి విజయలక్ష్మి పై గుత్తి కోయల తెగకు చెందిన మహిళ మడివి ఈడిమ దాడి చేసిన ఘటనపై




# వైద్యరంగంలో నర్సులదే "కీలక పాత్ర"

- మదర్ థెరిసా ను ఆదర్శంగా తీసుకోవాలి
- రవాణా సౌకర్యం కల్పిస్తాం
- బైపాస్ లో ఉన్న బెల్ట్ షాపులను తీసివేయించాలి
- ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ, కొత్తగూడెం ఎమ్మెల్యే

2లో

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) వైద్యరంగంలో నర్సులదే కీలక పాత్ర అని, ప్రతి ఒక్కరూ మదర్ థెరిసా ను ఆదర్శంగా తీసుకోవాలని ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. గురువారం మండలంలోని చుంచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కాలేజీ యాజమాన్యం ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని నిర్వహించారు.




# అసౌకర్యాల నడుమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- 10 గ్రామపంచాయతీ ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు కూడా లేవు
- రోగులకు అరకొర సేవలు
- పెచ్చులు ఊడిపోయిన పాతర్లపాడు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- కనీసం గర్భిణీ స్త్రీలు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేక నానా అవస్థలు
- మెరుగైన వసతులు కల్పించి, ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలి.

3వ పేజీలో...

# గణనాథుని దర్శించుకున్న ఆర్ జె సి కృష్ణ దంపతులు



6లో




# తల్లాడ తలరాత మారేదెన్నడు?

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-55వేలకు పైగా జనాభా..19 రెవెన్యూ గ్రామాలు,51,837 ఎకరాల భూమి,అందులో సుమారు 39 వేల ఎకరాల సాగుకు అనువైన వ్యవసాయ భూములు,848 ఎకరాల అటవీ భూమి కలిగిన ప్రాంతం,రెండు జాతీయ రహదారులు ఉన్న మండలం,రాష్ట్ర రాజధాని నుండి తెలంగాణ అయోధ్యగా పిలిచే భద్రాచలానికి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి,కాకినాడ లాంటి ప్రముఖ పట్టణాలకు జంక్షన్ గా ఉన్న తల్లాడ మండలం నేడు అధినేతల అలసత్వంతో సమస్యల నిలయంగా మారింది.సుమారు 16,270 నివాస గృహాలు ఉన్న అధికారుల లెక్కల ప్రకారం తల్లాడ మండలంలో నేటికీ 3,564 గృహాల వారికి కట్టుకునే స్థలం ఉన్న పక్కా గృహం లేక ఇబ్బందులు పడుతుండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి విడతగా మండలంలో 519 మందికి ఇందిర ఇండ్లను మంజూరు చేసింది. అంతేకాకుండా మండలంలో నేటికీ మండలంలో బస్సు సౌకర్యం లేని గ్రామాలు,వరదలు వస్తే జలదిగ్బంధనంలో చిక్కుకునే గ్రామాలు ఉన్నాయి.

- పెద్ద ఆసుపత్రి వైపు పేదల చూపు
- మిథ్యగా మారిన ఉన్నత విద్య
- అందని ద్రాక్షగా శ్రీ శక్తి భవనం
- కబ్జా కోరల్లో శిఖం,ప్రభుత్వ భూములు
- ఆక్రమణకు గురైన రింగ్ రోడ్డు
- అనుమతులు లేని బిల్డింగులు

2లో

# తల్లాడ తలరాత మారేదెన్నడు?

మొదటి పేజీ తరువాయి



**మార్కెట్ యార్డ్,గిడ్డంగులు ఏర్పాటు**

మండలంలో 22987 ఎకరాలలో వరి పంట,9500ఎకరాలలో పత్తి,3435 ఎకరాలలో మిర్చి,2050 మామిడి,305 ఎకరాలలో పామాయిల్ పంటను రైతన్నలు సాగు చేస్తున్నారు.ఈ భూముల ద్వారా 57,500 మెట్రిక్ టన్నుల ధాన్యం,11,400 మెట్రిక్ టన్నుల పత్తి,7,500 మెట్రిక్ టన్నుల మిర్చి పంటలను రైతన్న లు పండిస్తున్నారు.వరి పంట పండించిన రైతన్నలు కొందరు తప్ప మిగిలిన రైతులు తమ పంటను అమ్ముకోవడానికి రైతులు ప్రైవేట్ దళారులను ఆశ్రయిస్తున్నారు.దీంతో దళారులు రైతుల కష్టాన్ని అందిన కాడికి దోచుకుంటున్నారు.రైతుల సౌకర్యార్థం పాలకులు మండలంలో మార్కెట్ యార్డ్ను నిర్మించడమే కాకుండా,గిడ్డంగులను ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది.మామిడి రైతుల కోసం మ్యాంగో మార్కెట్ను ఏర్పాటు చేయాలని రైతుల కోరుతున్నారు.గత ప్రభుత్వ సమయంలో 19రెవెన్యూ గ్రామాలలో నిర్మించిన రైతు వేదికలలో మెయింటెనెన్స్ ఖర్చులు లేక శిథిలావస్థకు చేరుతున్నాయని,వీటిని పాలకులు రైతుల సౌకర్యార్థం ఉపయోగపడేలా చేయడమే కాకుండా కూరగాయల పంటల పై ప్రోత్సాహకాలు ప్రకటించి,సాగుపై అవగాహన కల్పించాలని రైతులు అభిప్రాయపడుతున్నారు.

**తగ్గిపోతున్న పశు సంపద**

నానాటికి పెరుగుతున్న కూలీల సమస్య,ప్రభుత్వాలు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల వల్ల రోజు రోజుకి మండలంలో పశు సంపద తగ్గిపోతుంది. మండలంలో సుమారు 18,000 పశువులు,10,000 గొర్రెలు,4000 మేకలు ఉన్నట్లు అంచనా.. మండలంలో ప్రాథమిక పశు వైద్యశాలలు తల్లాడ,కుర్నవల్లి గ్రామాలలో ఉండగా వాటికి అనుబంధంగా అన్నారుగూడెం,మిట్టపల్లి గ్రామాలలో సబ్ సెంటర్లు ఉన్నాయి.కుర్నవల్లి గ్రామంలో ఉన్న పశు వైద్యశాలలో పశువైద్యాధికారి,పార స్టాఫ్ కూడా లేని పరిస్థితి.దీంతో ఆపద సమయంలో కొంతమంది గోపాల మిత్రులు అందిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు బలంగా కనిపిస్తున్నాయి.

**పెద్ద ఆసుపత్రి కోసం పేదలు చూపు**

55750 మంది ఉన్న తల్లాడ మండలంలో ఒకటి మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది.విభిన్న వాతావరణ పరిస్థితులు,వందల మంది రోగులు,వదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు,పెరుగుతున్న క్షతగాత్రులు,కష్టమవుతున్న వైద్య సౌకర్యాల నడుమ శస్త్ర చికిత్స లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర పరిస్థితుల్లో పక్క రాష్ట్రానికో,ప్రైవేట్ ఆసుపత్రులకో వెళ్లాల్సిన దుస్థితి మండల ప్రజలది. జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్న మండల ప్రజల దురదృష్టమో,పాలకుల అలసత్వమో తెలియదు కానీ అనేక రాజకీయ పార్టీలు రాజ్యమేలిన తల్లాడ మండలంలో మరొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఊసే లేదు.వైద్య వృత్తి రాజకీయ రంగ ప్రవేశం చేసిన స్థానిక శాసన సభ్యురాలు అయిన మట్టా రాగమయి దయానంద్ సమస్యను గుర్తించి,మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చడమే కాకుండా, గతంలో ప్రతిపాదనలు ఉన్నటువంటి కుర్నవల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు బాసటగా నిలవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**మిథ్యగా మారిన ఉన్నత విద్య**

44 ప్రభుత్వ పాఠశాలలు, 8 ప్రైవేట్ పాఠశాలలో సుమారు 4000 పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న తల్లాడ మండలంలో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి జూనియర్ కళాశాల లేని పరిస్థితి తల్లాడ మండలానిది.మండలంలో పేద విద్యార్థులు మోడల్ పాఠశాల,ఆశ్రమ పాఠశాల, నవోదయ విద్యాలయం,కేంద్రీయ విద్యాలయం,ఏకలవ్య విద్యాలయం,మైనార్టీ,ఎస్సీ,ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏ ఒక్కదాంట్లోనైనా విద్యను అభ్యసించాలంటే పక్క మండలాల కెళ్ళి చూడాల్సిందే.

**అందని ద్రాక్షగా శ్రీ శక్తి భవనం**

79 ఏళ్ల స్వతంత్ర భారతంలో 27,807 మంది మహిళలు,1350 డ్వాక్రా గ్రూపులు ఉన్న తల్లాడ మండలంలో మహిళల సౌకర్యార్థం నేటికీ శ్రీలక్ష్మి మండల సమైక్యకు శాశ్వత భవనం లేకపోవడం విచారకరం.గత పాలకుల సమయంలో మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారి పక్కన కొంత ప్రదేశాన్ని శ్రీ శక్తి భవనానికి కేటాయించి శంకుస్థాపన చేసి శిలాఫలకం వేసిన ముందుకు సాగలేదు.ఇటీవల కాలంలో మండల సమైక్య సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యను తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీ శక్తి భవనాన్ని మంజూరు చేసినట్లు సమాచారం.ఈ ప్రభుత్వ సమయంలోనైనా మండల సమైక్య సభ్యులకు శాశ్వతం భవనాన్ని నిర్మిస్తారో లేక అందని ద్రాక్షగా మిగులుతుందో తెలియాలంటే కొంత సమయం వేచి చూడాల్సిందే..

**కబ్జా కోరల్లో శిఖం,ప్రభుత్వ భూములు**

ఖాళీగా కనిపిస్తే కబ్జా అన్నట్టుగా ఉంది తల్లాడ మండలంలోని శిఖం, ప్రభుత్వ భూముల పరిస్థితి. మండల పరిధిలోని అన్నారుగూడెం,నర్సరావుపేట గ్రామాల్లో నిర్మించిన కోల్డ్ స్టోరేజ్,కొన్ని కంకర మిల్లులు ప్రభుత్వ భూములు ఆక్రమించారని ఆరోపణలు ఉన్నాయి.అవే కాకుండా తల్లాడ,కుర్నవల్లి,బిల్లుపాడు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను,చెరువు శిఖం భూములను ఆక్రమించుకొని పట్టాలు చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**ఆక్రమణకు గురైన రింగ్ రోడ్డు**

మండల కేంద్రం గుండా వెళ్లే జాతీయ రహదారి-365బిబి సుమారు 100-110 అడుగుల వెడల్పుతో ఉండాలి. మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం దాటిన తర్వాత ఉన్న కల్వర్టు నుంచి రింగ్ రోడ్డు వరకు కొంతమంది ఆక్రమణదారులు రోడ్డు అంచువరకు ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తుండటంతో అనేక ప్రమాదాలకు కారణం అవుతుంది. రింగ్ రోడ్డు సెంటర్లో కొంతమంది దుకాణదారులు రోడ్డు అంచన షాపులు నిర్మించుకోవడం,భోజన హోటల్ లకు పార్కింగ్ ప్లేస్ లేకపోవడం తో వినియోగదారులు రోడ్డుపైనే వాహనాలు నిలుపుటంతో జంక్షన్లో అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి జాతీయ రహదారి సంబంధించిన భూముల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవటమే కాకుండా, డ్రైనేజీ,డివైడర్ నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**అనుమతులు లేని బిల్డింగులు**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని బిల్డింగులు నిర్మించిన సంబంధిత శాఖ అధికారులు మాత్రం తనకేమి సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తూ, తమకేమీ కావాలో చూసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దీంతో కొంతమంది చెరువు శిఖం భూములలో,ఎఫ్ ఎల్ టి కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. తల్లాడ మండలం దురదృష్టమో ఏమో తెలియదు గాని ఓటువేసి గెలిపించిన శాసనసభ్యులలో ముగ్గురూ శాసనసభ్యులు తప్ప మిగతా వారందరూ మిత్రపక్ష,ప్రతిపక్ష శాసనసభ్యులుగా కొనసాగిన వారే.ఇది కూడా మండలం అభివృద్ధి చెందక పోవడానికి ఒక కారణం.ఏదేమైనా అధినాయకుల అలసత్వంతో వెనుకబడిన తల్లాడ మండలంపై స్థానిక శాసన సభ్యురాలు,జిల్లాకు చెందిన మంత్రులు దృష్టి సారించి,ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించి,అభివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యోగం ఖరీదు రూ 1,లక్ష 20,వేలు..?

మొదటి పేజీ తరువాయి

అసలుకే ఆర్థిక బాధలు కుటుంబ పోషణతో సతమతమవుతున్న సగటు కార్మికుడికి ఉద్యోగం అనే పదం ఎంతో ఉత్తేజాన్ని అందించిన లంచం అనే విషయం ఎంతో నిరాశతో కృంగదీసింది. నిరుపేదనైన తాను ఉద్యోగం కావలసిందిగా పలువురిని ప్రాధేయపడుతున్నాడు.

**పై అధికారులు చేతి వాటమేమైనా ఉందా...?**

ఒక కాంట్రాక్ట్ తో ఉద్యోగి ఆ సంస్థపై అంత పెత్తనం చెలాయించడానికి సాటి కార్మికులను సైతం ఉద్యోగం ఆశ చూపి అక్రమ సంపాదన పొందటానికి, ఈయన చేతివాటమేనా పై అధికారుల బలం అండదండలు ఉన్నాయా అని ప్రజా శ్రేణులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**పర్యవేక్షణ లోపమే కారణమా ?**

ఆ సంస్థ అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ పేద ప్రజలకు సేవలందిస్తూ నూతనంగా మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళు తూ ఉంటే దానిపై పరివేక్షణలోపం ఉండబట్టే అవుట్ సోర్స్ ఉద్యోగులు రెచ్చిపోతున్నారనే వినికిడి ప్రజల నుండి ముమ్మరంగానే వినిపిస్తుంది

**నిర్భాంత పోయిన కార్మికుడు**

ఏదో రోజువారి మరమ్మతుల నిమిత్తం పనిచేసిన డబ్బులు వస్తాయి అని చెప్పి వెళ్లిన ఒక కార్మికుడికి ఉద్యోగం వస్తుందంటే సంతోషించాడు. కుటుంబ పోషణ ఆర్థిక పరిస్థితుల నుండి బయటపడవచ్చు అనుకునే లోపు రూ 1లక్ష 20వేలు లంచం అడిగేసరికి ఏం చేయాలి ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉండి ఆ ప్రభుత్వ సంస్థలో పని అయితే కొనసాగుతుంది గాని పరిస్థితి ఏమిటో తెలియక సతమతమవుతున్నాడు.

# వైద్యరంగంలో నర్సులదే "కీలక పాత్ర"



మొదటి పేజీ తరువాయి

అనంతరం ఎంపీకి, ఎమ్మెల్యేకు యాజమాన్యం వారు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నర్సింగ్ విద్య అంటేనే సేవా కార్యక్రమం అని, ఇలాంటి సేవా కార్యక్రమంలో ముందుగా గుర్తొచ్చేది మదర్ థెరిసా అని, కావున ప్రతి ఒక్కరు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. నర్సింగ్ విద్య పూర్తయిన వెంటనే అనేక ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని, కావున శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించుకుంటే త్వరలో ప్రభుత్వ ఉద్యోగాలు సైతం సాధించవచ్చు అని తెలిపారు. ఏ రంగంలో లేనన్ని ఉద్యోగ అవకాశాలు నర్సింగ్ విద్య ద్వారా ఉద్యోగాలు పొందవచ్చు అని తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో సమస్యలుఉండేవని, కానీ ఇప్పుడు అలాంటి భయం ఏమి లేదని అలాంటి సమస్య ఏదైనా ఎదురైతే వెంటనే సంబంధిత పోలీసులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఎంతటి వాడినైనా ఉపయోగించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో నర్సింగ్ కాలేజీ చుట్టూ ప్రహరీ గోడ తో పాటు గేటు ఏర్పాటు చేస్తామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడంతోపాటు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ... వైద్యరంగంలో నర్సులదే కీలకపాత్రాన్ని తెలిపారు. నేటి సమాజంలో నర్సులు ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు. నర్సులు అంటేనే ఓపికతో సేవ చేయటం అని, వారి సేవలకు వెలకట్టలేమని కొనియాడారు. త్వరగా తిన నర్సింగ్ విద్యను పూర్తి చేసిన వెంటనే అనేక ఉద్యోగ అవకాశాలు వైద్యరంగంలో ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంతం లో నర్సింగ్ కాలేజీ ఏర్పడటం వలన రక్షణ ఎంతో అవసరమని, కావున బైపాస్ ప్రాంతంలో అడుగడుగునా బెల్టు షాపులు ఉన్నట్లు మా దగ్గర సమాచారం ఉందని, ఆ బెల్ట్ షాపులను వెంటనే మూసి వేయించే బాధ్యత సంబంధిత పోలీస్ అధికారికి అప్పచెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో ఎటువంటి అసంఘటిత కార్యకలాపాలు తావు లేకుండా చూడాలని, ప్రతిరోజు రాత్రి సమయంలో తప్పనిసరిగా పెట్రోలింగ్ నిర్వహించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ పాషా, టిపిసిసి మెంబర్ నాగ సీతారాములు, చుంచుపల్లి ఎమ్మార్వో కృష్ణ, ఎంపీడీవో సుభాషిని, ఏఈ శ్రీనివాస్, చుంచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సలిగంటి శ్రీనివాస్, కాసాని శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, నర్సింగ్ కాలేజీ సిబ్బంది, సంబంధిత అధికారులు, సిపిఐ కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు ఆర్సీ, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం చేపట్టిందన్నారు. నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైనటువంటి పేదవాళ్లకు రూ 5 లక్షల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అవలంబించని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఎవరు అధైర్య పడకూడదని విడతల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని నాలుగు ధపలుగా మీ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు నవీన్కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలోని పలు కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





**దమ్మపేట,సూర్య(మేజర్న్యూస్) –** అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మండలంలో గురువారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామంలో జరిగిన ఒక ఓణీల వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే పెద్ద గొల్లగూడెం గ్రామంలోని గణేష్ మండపంలో గణనాథునిని దర్శించి విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మచ్చా తో పాటు బీఆర్ఎస్ నాయకులు జలగం వాసు బాబు, రావుల శ్రీనివాసరావు,పాశం ప్రసాద్, పాకనాటి శ్రీనివాసరావు, కందుకూరు మహాలక్ష్మి, మచ్చల వెంకటేష్, మచ్చల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ జారె..

### ఎమ్మెల్యేని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** చంద్రుగొండ మండలంలోని బెండల పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను శభాష్ జారే అంటూ అభినందించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. బెండలపాడులో ముఖ్యమంత్రి సభ రెండుసార్లు వాయిదా పడటంతో ఎటువంటి అసహనానికి లోనవ్వకుండా అదే జోష్ తో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యమంత్రి పాల్గొనే సభను సక్సెస్ చేయడం కోసం అహర్నిశలు శ్రమించిన విషయం తెలిసిందే. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే జారెను ప్రత్యేకంగా అభినందించడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హర్షధ్వానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఎరువులు వేయక పైర్లను పీకేస్తున్నారు

### కొరతను ఇప్పటికైనా నివారించాలి

### ఇల్లందు రాజకీయపార్టీల అఖిలపక్షం




**ఇల్లందు, ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** సకాలంలో ఎరువులు లేకపోవడంతో రైతులు వేసిన మొక్కజొన్న, వరి పైర్లను పీకి వేస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం పంటలకు సరిపడా యూరియాను ఇవ్వాలని కోరుతూ స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు రైతుల జాయింట్ యాక్షన్ కమిటీ న్యూ డెమోక్రసీ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు చంద్ర అరుణ సిపిఐఎం జిల్లా నాయకులు, బ్రహ్మాచారి, మాట్లాడుతూ నేటికీ రైతులకు యూరియా అందకపోవడంతో రైతులు ప్రత్తి మొక్కజొన్న తదితర పంటలను పీకేస్తున్నారని ఇందువల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎరువుల కొరతను నివారించకపోతే మరింత మంది రైతులు తమ పంటలను ధ్వంసం చేయనున్నారని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇదే పద్ధతి కొనసాగితే పాలకులు రైతాంగం ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నా జరుగుతుంటే ఏవో ఆఫీస్ కి ఎవరు రాకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన చెందారు. అనంతరం ఏవో ఆఫీసులో ఎవరు లేని కారణంగా వినతి పత్రాన్ని డోర్ (తలుపుకు) కు అతికించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, డెమోక్రసీ పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి రాసుద్దిన్, కె సారంగపాణి, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఎ నభి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, మాస్ లైన్ ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి బోస్, షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ కోటయ్య గూళ్ల సదానందం, గాంధీ మల్లెల వెంకటేశ్వర్లు గోపాల్, లాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

### భారీ సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు





**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలు జరపడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ప్రతి ఏటా దాతల సహకారంతో భక్తులందరికీ మహాఅన్నదాన కార్యక్రమము కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బానోత్ రాంబాబు, ఎనగంటి నాగ, మారకాల రవీందర్, మక్కా ప్రశాంత్,బూరుగు ఉదయ్,నున్న రోహిత్, రాందాస్ వెంకటేష్, ఇస్లావత్ గోపి, ఇస్లావత్ పవన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్బిఓపై దాడి జరిగిన ఘటనపై ఎఫ్ఆర్ఓ,ఎస్సై సమగ్ర విచారణ

మొదటి పేజీ తరువాయి



గురువారం జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ అధికారి జి ప్రసాదరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధావత్ రవి విచారణ చేపట్టారు. సూర్య దినపత్రిక లో ప్రచురితమైన ఫారెస్ట్ బీట్ అధికారిని పై గుత్తి కోయ మహిళా దాడి అనే కథనానికి జిల్లా అటవీశాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో వెళ్లి వివరాలు సేకరించాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు ఘటన జరిగిన ప్రదేశంలో పర్యటించారు. అటవీ ప్రాంత సమీపంలో గుత్తి కోయ తెగకు చెందిన వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న ఆవాసాలను పరిశీలించారు. అధికారుల రాకలు గమనించిన గుత్తి కోయలు ఆవాసాల నుంచి పరరైయ్యారు. ఆ ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న వారి వద్ద నుంచి వివరాలు సేకరించారు. అనంతరం పాపకొల్లు సెక్షన్ బి బీట్ పరిధిలోని 31 కంపార్ట్మెంట్ లోని ఫారెస్ట్ కవర్ చేంజ్ (ఎఫ్ సిసి) 29 కుంటల భూమిని పరిశీలించారు. గుత్తి కోయ తెగ వ్యక్తులు సాగుచేసిన భూమిలో ఫారెస్ట్ అధికారులు తొలగించిన పత్తి మొక్కలను ఎఫ్ఆర్ఓ, ఎస్సై పరిశీలించారు. ఫారెస్ట్ బీట్ అధికారి విజయలక్ష్మిపై దాడి జరిగిన ప్రదేశంలో పర్యటించి ఘటన వివరాలను నమోదు చేసుకున్నారు. గుత్తి కొయలను వ్యవసాయ పనులకు వినియోగించుకుంటున్న వ్యక్తి ని విచారించి వారి పూర్తి వివరాలను సేకరించి సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయి నివేదికను జిల్లా అటవీ శాఖ ఉన్నత అధికారులకు అందజేస్తామని ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు పేర్కొన్నారు. ప్రభుత్వ అటవీ భూముల్లో అడవిని నరికి పోడు సాగు చేయడం చట్టరీత్యా నేరమని, అటవీ చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి మల్లయ్య, దాడికి గురైన ఎఫ్బి ఓ విజయలక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ రామకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాల నడుమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మొదటి పేజీ తరువాయి



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తిరుమలాయపాలెం నుండి పాతర్ల పాడు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి మార్చడం జరిగింది. కానీ అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి ఎటువంటి వసతులు లేవు. ఇద్దరు డాక్టర్లు ఓపి చూడటానికి ఒక్క గది మాత్రమే ఉంది. అలాగే మిగతా సిబ్బంది ఉండటానికి మొత్తం ఉండటానికి ఒక్క గది మాత్రమే ఉంది. అత్యవసర సమయాలలో రోగులకు వైద్య సేవలు అందించడానికి కనీసం అక్కడ ఒక బెడ్ కూడా లేదు. రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసౌకర్యాల నడుమ కొట్టుమిట్టాడుతోంది. దీనికి తోడు మౌలిక సదుపాయాలు లేకపోడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు ఇబ్బందులకు గురవుతు న్నారు. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు సరైన మందులు లేవని డాక్టర్లు చెప్పడంతో వారు ఎక్కడికి వెళ్లాలో దిక్కు దిక్కుతోచని పరిస్థితి . గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం వచ్చినప్పుడు కనీసం వారు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేక నానా అవస్థలు పడుతున్నారు, అనుభవం కలిగిన సీనియర్ వైద్యులున్నరు.. నాడీ పట్టిన వెంటనే రోగ నిర్ధారణ చేయగల ధీశాలులుగా పేరు గడించారు.. అయితేనేం..! వారందరికీ చేతి నిండా పనిలేదు. వైద్య సేవలనగానే సిద్ధం అంటూ ముందడుగు వేసే నర్సింగ్ స్టాఫ్ కోకొల్లలు. అయినప్పటికీ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిరసించిపోయింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సిబ్బందికి సరిపడ కనీసం మూత్రశాలలు కూడా లేవు. ఒకనాడు వినిపించిన 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు..' అనే మాటను పాతరోజులు పునరావృతం అయినట్లుగా కనిపిస్తున్నది. ప్రభుత్వ దవాఖానల్లో సరైన వసతులు కనిపించక, సేవలు లభించక నిరుపేదలు బిక్కుబిక్కుమంటూ బతుకు బండిని నెట్టుకొస్తున్నారు. సామాన్యులకు జబ్బు చేస్తే దేవుడే దిక్కు అంటూ రోజులు లెక్కబెట్టుకునే దుస్థితి తలెత్తడం వైద్యవర్గాలను కలవరానికి గురిచేస్తున్నది.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 5, సెప్టెంబర్, 2025

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న గరికె శ్రీనివాసరావు..







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని పార్కల గండి ఆశ్రమ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గరికె శ్రీనివాసరావుకు జనహిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరయ్య భద్రాచలం సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ తెలుగు ఉపాధ్యాయులుగా భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ డిడి మణెమ్మ, బ్రహ్మకుమారీస్ సంస్థ బాధ్యులు కృష్ణవేణి ఆధ్వర్యంలో గురువారం జ్ఞాపికను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ది టార్చ్ బేరర్స్ ఆఫ్ వాల్యూస్ అండ్ హ్యాపీనెస్ దిమ్ అనే కార్యక్రమం ద్వారా నామినేట్ అయ్యి శిక్షణలో పాల్గొనడంతో పాటు ఘన సన్మానం పొందారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా గరికె శ్రీనివాస్ ఎంపిక అవటం పట్ల పార్కల గండి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఈనెల7నజరిగే రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ విడుదల



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని వారికి చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల7న హైదరాబాదులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని, కోరుతూ టేకులపల్లి సింగరేణి కాలనీలోవాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎండి రాసుద్దిన్ ,రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్ లుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా , ఔట్సోర్సింగ్ ,కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల సవరణ చేయకపోవడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు, పీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులతో ,వెట్టి చాకిరిని నిలుపుదల చేయాలని, తదితర డిమాండ్లతో ఈనెల7న హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన భవన్ లో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరారు . సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ,ఔట్సోర్సింగ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామారావు, శివయ్య , బాలు , రాంబాబు ,కౌసల్య, ఎర్రమ్మ, నాగమణి , షఫీ, ప్రసాద్ ,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతుల ప్రత్తి పంట ధ్వజం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### పంటకు నష్టపరిహారం చెల్లించాలి

### పోడు సాగు రైతుల పై ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపివేయాలి

### మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు

### భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ కు వినతి పత్రం అందజేత




**భద్రాచలం ఆర్సి, సూర్య( మేజర్న్యూస్)-** గిరిజన రైతుల పోడు సాగు ప్రతి పంటను ధ్వజం చేసిన ఫారెస్ట్ అధికారుల పై చర్యలు చేపట్టాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు మీడియం బాబురావు డిమాండ్ చేశారు.పోడు సాగు పట్టా భూములపై ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపి వేయాలని,చెరువు సింగారం తాటి కాసులమ్మకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఫారెస్ట్ అధికారుల దాడిలో నష్ట పోయిన పంటకు నష్టపరిహారం చెల్లించాలని, ఫారెస్ట్ అధికారుల ఆగడాలు నిలిపివేయాలని ఆయన కోరారు..ఈ నే పద్యంలో తాటికాసులమ్మ కు జరిగిన అన్యాయంపై గ్రామస్తులు ఐటీడీఏ పి.ఓ.కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ క్రమంలో పిఓ విచారణ చేసి అధికారులపై చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూ బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామానికి చెందిన పోడు పట్టా కలిగి ఉన్న తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తిని ఫారెస్ట్ అధికారులు, కొండ్రు నాగరాజు, రామ్మూర్తి, వారితో మరో ఇద్దరు మొత్తం నలుగురు కలిసి పత్తి చేను పీకేసారని వారి పైన కేసులు నమోదు చేయాలనితాటి కాసులమ్మకి నష్టపరిహారం కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఫారెస్ట్ అధికారులు గిరిజనుల జోలికి వస్తే సహించేది లేదని అయన హెచ్చరించారు. ఫారెస్ట్ అధికారులు పీకిన పంటను తీసుకువచ్చి ఐటిడిఏ పిఓ కి చూపించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు.ఐటిడిఏ పిఓ నష్టపోయిన రైతుకు న్యాయం చేస్తామని, పిఓ హామీ ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పట్టాలు ఇచ్చినప్పటికి సాగు భూముల్లో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆగట్లేదని, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని, ఆయన మండిపడ్డారు.ఒంటరి మహిళ అయిన తాటి కాసులమ్మ కు నాలుగు ఎకరాల పోడు భూమికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇచ్చినప్పటికీ, ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు కొనసాగు తున్నయని వాటిని ఆపకపోతే ఫారెస్ట్ అధికారులు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నష్టపోయిన గిరిజన పోడు సాగుదారులకు వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా నాయకులు కుంజ్జా శ్రీనివాస్,కెవిపిఎస్ నాయకుడు రాయల వెంకటేశ్వర్లు, సర్ప సత్యనారాయణ, సర్ప ముత్తయ్య, సున్నం లక్ష్మయ్య, పోడియం రాజమ్మ ,తాటి సుజాత, తాటికొండ రాణి ,పొట్ట వెంకటేష్, మర్మం కృష్ణ ,మడకం భీమయ్య , మడకం వీరస్వామి, కొమరం బాలకృష్ణ, కుర్స సుజాత, సర్ప రేణుక, సున్నం కృష్ణ, సర్ప శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల కేంద్రానికి చెందిన కిషోర్ శాలిని దంపతుల కుమార్తె డెంగ్యూ తో బాలిక మృతి,బానోతు మోహన్ గణేష్ నిమజ్జనంలో అపశృతి నీటిలో మునిగి మృతి చెందిన సంగతి విధితమే ఇరువురి కుటుంబాలను గురువారం యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ సందర్శించి కుటుంబ సభ్యులకు మనోధర్యం కల్పించి మోహన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

## గురుబ్రహ్మ అవార్డును అందుకున్న దొడ్డ రమేష్




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ కి 2025 వ సంవత్సరం ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా రాష్ట్ర రాజధానిలో శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో శ్రీ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా గురు బ్రహ్మ అవార్డును అందుకున్నారు. ప్రైవేట్ పాఠశాల నిర్వాహకుడు మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను ఏకలవ్య, నవోదయ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలల ప్రవేశాలకు తోడ్పాటునందించిన దొడ్డ రమేష్ ను పలువురు ఆయనను ప్రశంసించారు.

## గణనాథుడికి 108 రకాల నైవేద్యాలతో శివలింగ ఆకారం



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ గ్రామంలో వినాయకుని నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు బుధవారం గణనాధునికి ఇష్టమైన రోజు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్ వేముల నాగేశ్వరావు ఇంటి వద్ద ఆర్యవైశ్యులుల చే నిలబెట్టినటువంటి గణనాధునికి ఎనిమిదో రోజు పురస్కరించుకొని గ్రామంలోని ఆర్యవైశ్యులు అందరూ స్వామివారికి ఇష్టమైన 108 రకాల నైవేద్యం ప్రసాదాలతో చేసి అలానే 108 నైవేద్యాలతో శివలింగ ఆకారంలో శ్రీ సిద్ధి బుద్ధి వినాయకునికి నైవేద్యం శ్రీ విప్పర్ల వెంకట కృష్ణమూర్తిచే అర్పించారు. ఈ ప్రసాదాల నైవేద్యానికి చంద్రుగొండ ఆర్యవైశ్య మహిళా మణులు, అందరూ తయారుచేసి తీసుకొచ్చారు. విగ్రహ కమిటీ వారికి భక్తులందరూ సహకరించి పూజలు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆర్యవైశ్యులు, భక్త బృందం గ్రామ పెద్దలు తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఆయిల్ పెడ్ వద్ద రైతుల నిరసన



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద రైతుల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గత నెల రోజులుగా ఫ్యాక్టరీ వద్ద గెలల దిగుమతిలో జాప్యం జరుగుతుందని, దానివల్ల రైతుల తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, అందువల్ల ఫ్యాక్టరీ లోనికి పామాయిల్ లోడ్ ట్రాక్టర్ వస్తే మూడు గంటల లోపు దిగుమతి చేసుకోవాల్సిందిగా వారు కోరారు. సామర్థ్యానికి సరిపడా ఫ్యాక్టరీ వారు ఉంచుకొని, మిగతా పామాయిల్ గెలలను ఫ్యాక్టరీ వారే అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీకి తరలించవలసిందిగా రైతులు సంబంధిత అధికారులకి వినతిపత్రం అందించారు. అనంతరం ఫ్యాక్టరీ సామర్థ్యాన్ని పెంచి ఫ్లోటింగ్కు సరిపడ దిగుమతి అశ్వారావుపేట ఫ్యాక్టరీలో జరిగేలా చెయ్యాలని, సామర్థ్యానికి సరిపడే ప్లాంటు నిర్మాణం వెంటనే చేపట్టాలని రైతులు కోరారు.

## గణేష్ మండపం వద్ద మహా అన్నదానం



**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని మర్కోడు బొడ్రాయి సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద తొమ్మిదో రోజు కెక్కెర్ల సునీత వారి కుమారుడు సాయి కుమార్ గౌడ్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు తాళ్లపల్లి రామ్మూర్తి, బూర్గ రాంబాబు, తాళ్లపల్లి నాగేష్, అనుమోల వెంకటేశ్వరరావు, కార్తీక్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మురికి నీరు తొలగింపు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



లోతట్టు ప్రదేశంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నీరు నిల్వ చేరడం దుర్గంధం వెదజల్లడం, దోమల ఉత్పత్తి కావడం, విష జ్వరాలు ప్రబలడం వంటి సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నామని మండలం లోని బీసీ కాలనీ వాసులు వాపోడం వంటి అంశాలతో సూర్య పత్రికలో కథనానికి స్పందించిన స్థానిక నాయకత్వం, అధికారులు తాత్కాలిక నివారణ చర్యలు చేపట్టారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడీ కేంద్రం చుట్టూ నిల్వ ఉన్న మురికి నీటిని మోటార్ల సహాయంతో బయటకు పంపించారు. శాశ్వత పరిష్కారానికి అంగన్వాడి కేంద్రం లోతట్టుగా ప్రదేశంలో ఉండడంతో మట్టితో మెరకగా చేపట్టేందుకు అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు కాలనీవాసులకు వివరించారు. వియ్యం బంజర పోలీసులు బీసీ కాలనీలోని పరిస్థితిని పరిశీలించారు.

# లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

టేకులపల్లి మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయా నంద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.టేకులపల్లి మోడల్ స్కూల్ లో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగకరమైన కార్యక్రమం నిర్వహించారు. డి.రంజిత్, యు.శ్రీరామ్, డి. సుధాకర్లు విద్యార్థులకు గోల్ సెట్టింగ్,సంస్కారం, క్రమశిక్షణ, విద్యాంగంలో నిర్దిష్ట లక్ష్యాలతో అనుకున్న గమ్యాలకు నెరవేర్చుకోవడంపై అవగాహన కల్పించారు. సమాజంలో గౌరవం, గుర్తింపు రావాలంటే ఏ ఏ లక్షణాలతో ఎలా మైండ్ ను ప్రోగ్రామింగ్ చేయాలో వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూపస్, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎండి పీడియాట్రిక్ ఫస్ట్ ర్యాంకు సాధించిన డాక్టర్ దీపిక ఎంబిబిఎస్

వైరా సూర్య ఆర్సి :



మిట్టపల్లి క్లాత్ స్టోర్స్ అధినేత లయన్ మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతుల కుమార్తె డాక్టర్ దీపిక ఎంబీబీఎస్ పూర్తిచేసుకుని ఎండి పీడియాట్రిక్ లో మొదటి రెండు మూడు సంవత్సరాల్లో రాసిన పరీక్షల్లో కాలేజీలో ఫస్ట్ ర్యాంకు సాధించింది ఎండి పీడియాట్రిక్ ఫస్ట్ ర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు వనమా విశ్వేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు మాదినేని సునీత చెరుకూరి శ్రీనివాసరావు గద్దె నీరజ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావుమిట్టపల్లి నాగి అను మోలు భాస్కరరావు మిట్టపల్లి సత్యంబాబు మిట్టపల్లి నాగేశ్వరరావు మిట్టపల్లి శివ నాగభూషణం పెనుగొండ ఉపేందర్ రావ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ రాయపూడి వెంకటేష్ రజిని రంగా సత్యనారాయణ వాసవి వనమా మల్లికార్జునరావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు అన్నపూర్ణ కొల్లా రాంబాబు మిట్టపల్లి నాగేశ్వరావు అనురాధ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మట్టి బాల గణేష్ నికి విశేష పూజలు

-పది సంవత్సరాలుగా మట్టి వినాయకుని ప్రతిష్టిస్తున్న ఆర్యవైశ్య కమిటీ
-మహిళల చేవిష్ణుసహస్ర నామాలు హనుమాన్చాలీ సాపారాయణం

వైరా సూర్య ఆర్ సి::



వైరా లోని స్థానిక వాసవి కళ్యాణమండపంలో ఆర్యవైశ్య మండల సంఘం మరియు వాసవి యూత్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా మట్టి గణపతితో నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవి కళ్యాణ మండపంలో ఎనిమిది అడుగుల మట్టి బాల గణపతిని విగ్రహాన్ని నిలబెట్టారు గణనాథునికి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 10 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ వజినేపల్లి చక్రవర్తి వనమా మల్లికార్జునరావు విగ్రహ దాత నంక శ్రీనివాసరావు తెలిపారు పర్యావరణాన్ని కాపాడటం ముఖ్యోదేయమని అందుకే ఈ మట్టి విగ్రహాలు నిలబడుతున్నామని తెలిపారు ప్రతి సంవత్సరం ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో రోజుకొక రీతిగా నిర్వహిస్తున్నామని 108 వివిధ రకాల పిండి వంటలతో ప్రసాదాలు ఒకరోజు గణేశునికి అందించామని వారు తెలిపారు నవరాత్రి ఉత్సవాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు రాంబాబు మాట్లాడుతూ రక రకాల మట్టి విగ్రహాలను ప్రతి సంవత్సరం ప్రతిష్టించడం జరుగుతున్నాయని అన్నారు 32 గణపతులు ఉన్నారని 32 గణపతుల్లో బాలగణపతి ఈ సంవత్సరం నిలిపారని తెలిపారు బాలగణపతి లక్ష్మీ గణపతి చిప్పరి గణపతి వశిష్ట గణపతి రకరకాలుగా ఉన్నాయని ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క ఆకారాన్ని ఇక్కడ ప్రతిష్ట జరుగుతుందని అర్చకులు వివరించారు బాలగణపతి కి పూజలు నిర్వహిస్తూ వచ్చిన భక్తులు కూడా చూసి పరవశించి పోతున్నారని పీటల మీద కూర్చొని భక్తులు ఉదయం సాయంత్రం అత్యంత వైభోపేతంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు అదేవిధంగా వాసవి మహిళా యూత్ ఆధ్వర్యంలో లలిత సహస్ర పారాయణం విష్ణు సహస్ర పారాయణం హనుమాన్ చాలీసా పారాయణం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్ధి బుద్ధి వినాయకునికి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



# హనుమాన్ నగర్లో గణేష్ శోభ

- వైభవంగా కుంకుమ పూజ
- అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పార్వతీ పుత్రుడు విఘ్నేశ్వరుడు, వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని గణేష్ మండపాలలో కొలువు తీరి భక్తజన కోటి పూజలు అందుకుంటున్నాడు. నవరాత్రి 8వ రోజు ఉత్సవాలలో వియం బంజర గ్రామంలోని హనుమాన్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ లో ఏర్పాటుచేసిన గణనాథుడు సన్నిధిలో మంగళవారం రాత్రి కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు పాల్గొని తమ పసుపు కుంకాలు బాగుండాలని కుంకుమపు పూజను పూజారి శ్రీరంగం వెంకటాచారి మంత్రంలతో మా పూజను శాస్త్రుత్వంగా నిర్వహించారు. అనంతరం దాతలు ఇచ్చిన బహుమతులను లాటరీ పద్ధతితో లాటరీలో గెలుపొందిన వారికి సమర్పించారు. బుధవారం ఉదయం గణనాధుని పూజ అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు భారీగా తరలివచ్చి గణేష్ ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రులు భక్తులచే పూజలు అందుకుంటున్న గణనాథుడు శుక్రవారం మహా ఊరేగింపుతో గంగమ్మ ఒడికి నిమర్జన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు వెల్లడించారు.

# రహదారుల వెంట నాటిన మొక్కలు సంరక్షించాలి

వైరా /రూరల్(సూర్య న్యూస్):-



రహదారుల వెంట నాటిన మొక్కలు సంరక్షించాలని ఏపీఓ అనురాధ అన్నారు. గురువారం మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో రహదారుల వెంట నాటిన మొక్కలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఐదు మీటర్స్ కి ఒక మొక్క నాటాలని,నాటిన మొక్కలకు బ్రష్ వుడ్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,మొక్కలకు మధ్య మధ్యలో స్థలం ఉన్నట్లయితే కొత్త మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కల్లో ఉన్న కలుపును తొలగించాలన్నారు. నాటిన మొక్కలకు రోజు విడిచి రోజు పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీరు అందించాలన్నారు.మొక్కల సంరక్షణకు వాచర్లను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి వేము కిరణ్ కుమార్,ఈసీ మూడు కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ రఫీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి గణేష్ ఉత్సవం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

- సత్రం బజారులో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పువ్వాళ దుర్గాప్రసాద్





వైరా సూర్య ఆర్సి:-

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు సత్రం బజార్లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 12 అడుగుల విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ గణనాథునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరితో పాటుగా మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు లయన్స్ క్లబ్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఉండ్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ పొదిలి హరినాథ్ అబ్దుల్ సయ్యద్ అన్వర్ పువ్వాళ్ళ రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ పొదిలి హరినాథ్ తోటకూర శ్రీకాంత్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటం పట్ల ఉత్సవ కమిటీ వారిని అభినందించారు భక్తులు అన్న ప్రసాదం స్వీకరిస్తే ఎంతో మంచిదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బోళ్ళ గంగారావు పమ్మి అశోక్ పల్లపు కొండలు ఐ వి నాగేశ్వరరావు వీరశెట్టి సీతారాములు రాచకొండ సాయినాథ్ కుమార్ బాధారు నాగరాజు నంబూరు రామారావు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే , కించపరిచే పోస్టులు చేయకండి

**-ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోండి**
**-ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరంగా చర్యలు**
**-ఎస్ఐ పి రామారావు**



**వైరా /రూరల్(సూర్య న్యూస్):-**
సామాజిక మాధ్యమాల్లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు దృష్ప్రచారం మరియు ఇతరుల మనోభాలు దెబ్బతీసే విధంగా గ్రూపులలో పోస్టులు పెడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు . పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు ,సామాజిక మాధ్యమాలు అయినా ఇంస్టాగ్రామ్, వాట్సాప్ ఫేస్బుక్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా కించపరిచే విధంగా పోస్ట్ చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రూపుల్లో వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలిగి మెసేజ్లు వస్తే వాటిని ఫార్వర్డ్ చేసిన అలాంటి వారిపై కూడా నేను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు చాలా జాగ్రత్తగా ఉండాలని గ్రూపులో తప్పుడు పోస్టులు ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొట్టే పోస్టు పెడితే వెంటనే వారిని గ్రూపు నుంచి రిమూవ్ చేసి వాటిని తొలగించాలని లేకపోతే గ్రూప్ అడ్మిన్ కూడా ఇబ్బంది పడతారని ఆయన హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు నలుగురికి ఉపయోగపడే విధంగా ఉండే వాటిని పోస్ట్ చేయాలి తప్ప ప్రజలకు ఇబ్బందికరంగా కలిగించే వాటిని పోస్ట్ చేయొద్దని ఆయన అన్నారు .గణేష్ నిమగ్నం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎవరు ఎక్కడ ఎలాంటి గొడవలు చేయవద్దని మద్యం సేవించి రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారికి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా పై అధికారులు నిమజ్జనం ఏర్పాటులపై సూచనలు స్థలాలు చేయడం జరిగిందని ,పూర్తిగా పోలీసు నిఘా పరిధిలోనే నిమజ్జనం ఉంటాయని ,ఎవరు ఎక్కడ ఎలాంటి ఆటంకం కలిగించిన రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన సహించేది లేదని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిరంతరాయంగా 24 గంటలు పోలీస్ నిఘా ఉంటుందని ఆయన తెలిపారు .ప్రజలకు ఏమైనా ఇబ్బంది కలిగితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్సై రామారావు కోరారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా కుంకుమ పూజ నిర్వహించిన ఆర్ జె సి కృష్ణ కవిత దంపతులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గణేష్ నవరాత్రుల్లో మహోత్సవ సందర్భంగా గురువారం నాడు మామిల్లగూడెం రోడ్ నెంబర్ 5 రామప్ప ఇంటి వద్ద శ్రీ సిరిసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రులు అంగరంగ వైభవంగా కొనసాగుతున్న తరుణంలో



గురువారం నాడు ఎస్బిఐ టి ఆర్ జె సి కాలజీల చైర్మన్ గుండాల కృష్ణ కవిత దంపతులు మండపము వచ్చి శ్రీ విఘ్నే శ్వరుని దర్శనం చేసుకున్నారు ఈ క్రమంలో కమిటీ సభ్యులు ఆర్ జె సి దంపతులకు శాలువాతో సత్కరించినారు మండపంలో అత్యంత వైభవ ంగా నిర్వహించే కుంకుమ పూజ కార్యక్రమం ఆర్ జె సి కృష్ణ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో సుమారు వందమంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ చేసుకున్నారు ఈ క్రమంలో ఎస్బిఐ టి ఆర్ జె సి కృష్ణ దంపతులు పూజలో పాల్గొన్న మహిళలకు స్టీలు పూజ తాంబూలం వితరణ చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రామప్ప తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామ కంఠ భూమిని ఆక్రమించుకొని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని కండ్రిక గ్రామపంచాయతీకి చెందిన గ్రామ కంఠం భూమిని ఆక్రమించుకుని విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామ కంఠాన్ని గ్రామానికి చెందే విధంగా చర్యలు చేపట్టాలని కండ్రిక గ్రామస్తులు గురువారం తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 292 బై ఏ లో 21.06 గుంటల భూమి కండ్రిక గ్రామ కంఠభూమి దివాకురుని లక్ష్మీనారాయణ శాస్త్రి పేరుతో ఉండి పిడబ్ల్యుడి క్వారీగా ఉందన్నారు.అట్టి భూమిని గ్రామస్తుల పశువులకు పశు గ్రాసంగా వియోగించుకుంటున్నామని తెలిపారు. అట్టి భూమిలో 7 ఎకరాల భూమిని కండ్రిక గ్రామానికి చెందిన సామునురి సుశీలమ్మ భర్త వేలాద్రి రాజు,ఆమె కుమారుడు సామనుగురి కృష్ణార్జున రాజులు కబ్జా చేసి దొడ్డి దారిన పట్టా హక్కులు పొంది గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం చే రైతుబంధు ప్రయోజనం కూడా పొందుతున్నారని తెలిసిందన్నారు. అంతటితో ఆగకుండా మెగా కాంట్రాక్టు కంపెనీకి విక్రయించారని అన్నారు. మెగా కంపెనీ మట్టి తోలేందుకు జెసిపి లారీలతో గ్రామ కంఠం భూమిలోకి రాగా గ్రామస్తులము అడ్డుకున్నామని తెలిపారు.గ్రామానికి ఉపయోగం ఉండి పశుగ్రాసానికి ఉపయోగపడుతున్న గ్రామకంఠం భూమిని కబ్జా చేసి అమ్ముకున్న వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వపరంగా సర్వే చేయించి సదరు భూమికి హద్దులు ఏర్పాటు చేసి గ్రామ కంఠ భూమి విస్తీర్ణం స్థిరపరచాలని తాసిల్దార్ ను వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.వినతి పత్రం అందించిన వారిలో వేజెండ్ల శ్రీనివాసరావు,ఎస్ సీతారామరాజు,బుక్యా కొండా నాయక్,జి రామరాజు,బి రాము, ఉన్నం హనుమంతరావు, నీలవర్ధన రాజు,కే వెంకటేశ్వర్లు,ఇస్లావత్ బద్రు,కృష్ణంరాజు,ఎం రామకృష్ణ,బి నరసింహ, ఆర్ శ్రీనివాసరాజు,భూఖ్య నాగేశ్వరరావు,సుబ్బ రాజు,కే వెంకటేశ్వర రాజు,వేజెండ్ల పుష్పావతి,తదితర సుమారు 35 మంది గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే చర్యలు

**వైరా /రూరల్(సూర్య న్యూస్):-**



వైరా మున్సిపాలిటీ ఐదో వార్డ్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఐబి గెస్ట్ హౌస్ వెనుక ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించిన కోట్లాది రూపా యల విలువైన ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు దీంతో రెవెన్యూ అధికారులు పరిశీలించి ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాల్లో తహసిల్దార్ శ్రీనివాసరావు ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు చేశారు.వైరా మున్సిపాలిటీ ఐదో వార్డులో ఇరిగేషన్ శాఖ ఆధీనంలో 98 సర్వే నెంబర్లో 14 ఎకరాల భూమి కలిగి ఉన్నది అట్టి భూమిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఆర్ అండ్ బి మున్సిపల్ పలు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించారు. కొంత భాగం గుట్ట ఉండటంతో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కొన్ని స్థలాలను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.అట్టి భూముల్లో ఇటీవల కాలంలో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తుండగా రెవెన్యూ శాఖ సిబ్బంది పనులను నిలిపివేశారు.దీంతో రెవెన్యూ శాఖ అధికారులు సర్వే చేయించి ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిగా బోర్డులను ఏర్పాటు చేశారు.తాసిల్దార్ వెంట రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా బోధకులకు ఘన సన్మానం

**- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పెనుబల్లి మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ అధ్యక్షతన గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమ ఉత్తమమైనదని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యపై ప్రత్యేక సారించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని రకాల భౌతిక వనరులు, ఆర్థిక వనరులు, మానవ వనరులు వాటిని సద్వినియోగం చేసుకొని మండలంలో విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలని, అందరూ సమిష్టిగా కృషిచేసి పెనుబల్లి మండలంను ఉన్నత స్థానంలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగగూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వై. శ్రీనివాసరావు, సురేష్ బాబు, వీరస్వామి, డి .శ్రీని, మేకల వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలు అందించిన వివి రామారావు, సరోజ గారిని కృష్ణవేణి గారిని, పుల్లారావు,చిన్న రాము లను ఘనంగా సన్మానించారు.

# వన్యప్రాణులు వాటి సంరక్షణ

**- విద్యార్థులకు అవగాహన**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



జాతీయ వన్యప్రాణుల దినోత్సవ సందర్భంగా అటవీ అధికారులు విద్యార్థులకు వన్యప్రాణుల పట్ల అవగాహన కల్పించారు. అటవీ శాఖ తల్లాడ రేంజ్ అధికారి ఉమా ఆధ్వర్యంలో వియ్యం బంజర పాఠశాల హాస్టల్ నందు విద్యార్థులకు వన్యప్రాణుల రక్షణ, వన్యప్రాణులతో ప్రకృతి సమతుల్యత, అడవుల సంరక్షణ మానవ సంబంధిత అంశాలను వివరించారు. ఈ సందర్భంగా భావి భారత పౌరులుగా వన్యప్రాణుల సంరక్షణపై బాధ్యత ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ అంక్షాలు : పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో (సెప్టెంబర్-06) శనివారం నాడు వాహనదారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ ,R&B, వైద్య విధ్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు . విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు ఏడు వందలు గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందని తెలిపారు. సకాలంలో నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఒక్కొక్క వాహనం వేంటా ఇద్దరని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశించారు. అన్నివర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమవంతు సహకారం అందించాలని కోరారు. శోభయాత్రలో సౌండ్ సిస్టమ్ , డిజెల , లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని తెలిపారు, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వహులు పూర్తి సహకారం అందించారని అదే స్పూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావుతో పాటు సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర కొనసాగించవలసిన మార్గాలు**

I. మామిళ్లగూడెం ఏరియా గణేష్ విగ్రహాల ఊరేగింపు మయూరిసెంటర్-కిన్నెర- ZP సెంటర్ - చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

II. RTA కార్యాలయం/బ్యాంక్ కాలనీ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు NTR circe- ఇల్లందు X రోడ్డు- ZP సెంటర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

III. రోటరీ నగర్, ఇందిరానగర్ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు మమత ఎక్స్ రోడ్ (VRK సిల్క్స్- ఇల్లందు X రోడ్ - ZP సెంటర్- చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

IV. కస్బాబజార్ మరియు కమాన్‌బజార్ ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

V. గొల్లగూడెం మరియు శ్రీ నగర్ కాలనీ - లకారం ట్యాంక్ బండ్ ప్రాంతం నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు ట్యాంక్ బండ్- టాటా మోటార్స్-చెర్వుబజార్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

VI. శ్రీరామ్‌హిల్స్, ముస్తఫానగర్ ప్రాంతం నుంచి గణేష్ విగ్రహాల ఊరేగింపు ముస్తఫానగర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

VII. ఖమ్మం వైరా రోడ్డు ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు ZP సెంటర్ చెర్వుబజార్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

VIII. సారధినగర్ గాంధీ చౌక్ ప్రాంతం గాంధీ నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు గాంధీచౌక్- నాయుడు సిల్క్స్- PSR రోడ్- గుంటిమల్లన్న - ట్రంక్ రోడ్- నయాబజార్ మున్నేరు నిమజ్జనం పాయింట్..

**గణేష్ నిమజ్జనం అనంతరం వాహనాల తిరుగు ప్రయాణం**

రూట్ నెంబర్ - I `మున్నేరు - పంపింగ్ వెల్ రోడ్డు - త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ - హరకర బావి సెంటర్ -మూడు బోమ్మల సెంటర్ -బోస్ బోమ్మ సెంటర్ - చర్చికంపౌండ్

రూట్ నెంబర్ - II -%మున్నేరు - పంపింగ్ వెల్ రోడ్డు - త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ - హరకర బావి సెంటర్ -మూడు బోమ్మల సెంటర్ -



బోస్ బోమ్మ సెంటర్ - చర్చికంపౌండ్-ZP - ఇల్లందు Xరోడ్డు - ఎన్టీఆర్ సర్కిల్ లేదా మమత సర్కిల్ మీదుగా వెళ్ళగలరు. రూట్ నెంబర్ - III ప్రకాష్ నగర్ మున్నేరు - సెయింట్ జోసెఫ్ సెంటర్ - చర్చి కంపౌండ్

Note: 1. ప్రకాశనగర్ బ్రిడ్జి మరియు కాల్వఒడ్డు బ్రిడ్జిల ద్వారా ఇరువైపులా అన్నిరకాల వాహనాల రాకపోకలు గణనాదుల నిమజ్జన కార్యక్రము పూర్తయ్యేవరకు నిషేద ము(Road close)

2. రాపర్థినగర్-కరుణగిరి బ్రిడ్జి ద్వారా సాధారణ వాహనములను మాత్రమే అనుమతించబడును కావున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని విజ్ఞప్తి.

3. మయూరి బ్రిడ్జి మీద నుంచి నిమర్జనం సమయంలో వాహనాల రాకపోకలు నిషేధం మరియు గణనాదుల ఊరేగింపు మయూరి బ్రిడ్జి మీదుగా అనుమతించబడదు.

4. నిమజ్జనం అనంతరం రాపర్తి నగర్, న్యూ బస్టాండ్, ఎన్టీఆర్, మమత వైపు వెళ్ళు వాహనాలు నెహ్రూ సర్కిల్ నుంచి %ఖీజ×% గౌదాం ల మీదుగా అనుమతి లేదు. అట్టి వాహనాలు కాలవొడ్డు, త్రి టౌన్ పోలీస్ స్టేషన్, మిర్చి మార్కెట్, చర్చ్ కాంపౌండ్, చెరువుబజార్, %ఖ్గా%, ఇల్లందు %శ% రోడ్డు మీదుగా వెళ్ళగలరు.

**ఖమ్మం రూరల్ మండలం నుండి గణేష్ విగ్రహాల నిమజ్జనం పాయింట్ మరియు వచ్చే మార్గాలు**

1. నాయుడుపేట, జలగంనగర్, పెద్ద తండా, సాయిప్రభాతనగర్, సాయి గణేష్ నగర్, సూర్య నగర్, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి ప్రాంతములోని గణనాదుల నిమజ్జనము నాయుడుపేటవైపు ఏర్పాటు చేసిన మున్నేరు నది రాంప్ ద్వారా నిమజ్జనం చేయవలెను

2. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని తీర్థాల, మంగళగూడెం, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, గూడూరుపాడు, తనగంపాడు, కస్న తండ, కాచిరాజుగూడెం, %వీఎ% పాలెం, ఆరెకోడు, ఆరెకోడు తండ, వల్య తండ, పిట్టలవారిగూడెం, పోలే పల్లి, గోల్లపాడు ,పల్లెగూడెం గ్రామాల గణనాదులు తీర్థాల వద్ద మున్నేరులో నిమర్జనం చేయవలెను.

# వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## - నాణ్యాతా ప్రమాణాలతో పకడ్బందీగా పనులు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి









**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటేడ్ విద్యా విధానం ద్వారా పేద విద్యార్థులకు విద్య అందించబడుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో 25 ఎకరాల భూమిలో అత్యాధునిక హంగులతో రూ.350 కోట్ల నిధుల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటేడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆయన అడిషనల్ కలెక్టర్ శ్రీజతో కలిసి గురువారం తనిఖీ చేశారు. పాఠశాల సముదాయానికి చేరుకునే అప్రోచ్ రోడ్ల పనులు, తాగునీటి వసతి, పార్కింగ్, విద్యుదీకరణ, సబ్‌స్టేషన్ ఏర్పాటు, టాయిలెట్లు, క్రీడా ప్రాంగణం, పైపులైన్, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు చేసే ప్రాంతాలను పరిశీలించారు. భవన నిర్మాణ పనుల వివరాలకు సంబంధించి మ్యాపును చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. రాష్ట్రంలోనే మోడల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిలిపే విధంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా ఇంటిగ్రేటేడ్ పాఠశాలలో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతారని తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఈ పాఠశాల వేదికగా మారనుందన్నారు. మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చే వర ప్రదాయినిగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులు జె. బుగ్గయ్య, బి. నాగేశ్వరరావు, సురేష్, కాంట్రాక్టర్ ప్రభాకరరెడ్డి, తహశీల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంఈవో దామాల పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ వంతెన ఎప్పుడు కూలుతుందో?.

**వైరా /రూరల్(సూర్య న్యూస్):-**
పాలకులు మారుతున్న వంతెనలకు మోక్షం కలగడం లేదు. మండలంలోని రెబ్బవరం ఖానాపురం గ్రామాల మధ్య ప్రధాన రహదారి కాలువపై ఉన్న వంతెన పరిస్థితి ఇది. దశాబ్దాల క్రితం నిర్మించినది కావడంతో రెయిలింగ్ దెబ్బతిని శిథిలావస్థకు చేరింది. అసలే ఇరుకైన రోడ్డు.. ఓవైపు వాహనం వస్తే మరోవైపు ఆగిపోవలసి వస్తుంది. ఈ పరిసర గ్రామాల వారు నగరానికి రావాలన్నా పంట ఉత్పత్తులు తరలించాలన్న ఈ దారే ఆధారం. దగ్గరగా వచ్చేవరకు ఇక్కడ పరిస్థితి తెలియకపోవడంతో ప్రమాదాలకు తావిస్తోంది. దానికి తోడు వంతెన దెబ్బతినడంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సి వస్తోంది. వైరా నుంచి రెబ్బవరం మీదుగా నెమలి గ్రామంలో గల వేణుగోపాల స్వామిని దర్శించుకోవడానికి భక్తులు ఎక్కువగా ఈ మార్గం మీదగా వెళుతూ ఉంటారు. నిత్యం రద్దీగా ఉంటుంది. వంతెన వద్ద ఎప్పుడు ఏం ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# సమాజంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర...

**- ఉపాధ్యాయులకు సన్మానం...**
**-ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్...**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
చిన్న స్థాయి ఉద్యోగం నుంచి ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన ముందస్తు టీచర్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు శాలువా కప్పి జ్ఞాపకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్స్ డే పురస్కరించుకొని మండలంలోని 9 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఆదర్శమైందని, ఏ వ్యక్తి అయినా ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న



ఉపాధ్యాయిని సూచనలతో ఎదుగుతారన్నారు. ఉపాధ్యాయులను సన్మానిస్తే సమాజాన్ని సన్మానించినట్లేనన్నారు. అన్నదైవం మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, అబ్బుగూడెం, బాలు, మహబూబ్నగర్, కృష్ణ ,రాజాపురం, వెంకటేశ్వరరావు, ఎర్రగుంట, వసుంధర, కస్తూర్బా గాంధీ, శారద, రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-బి బాలు, అన్నపురెడ్డిపల్లి, జీవి జవహార్ బాబు. ఎర్రగుంట, ప్రమీలారాణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- బోనకల్ ఎంఈఓ దామాల పుల్లయ్య**





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈఓ దామాల పుల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు షైన్ హైస్కూల్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి ఆయన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఈఓ దామాల పుల్లయ్యను షైన్ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులదన్నారు. ప్రతి గురువు బాధ్యతతో పని చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. మండలంలో అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా, పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 50వ డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ శరత్



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా 51 డివిజన్లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో గురువారం కార్పొరేటర్ రాపర్తి శరత్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
బురహాన్ పురం ప్రాంతంలో లింగనబో యిన సతీష్ వారి మిత్ర బృందం ఏర్పాటు చేసిన శ్రీ సాయినాథ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సెప్టెంబర్ 6న మద్యం దుకాణాలు, బార్ & రెస్టారెంట్లు బంద్

**: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ నెల 6న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 6 (శనివారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుండి సెప్టెంబర్ 7 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ & రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని ఆదేశించారు.
గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతి యుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గణేష్ నవరాత్రి వేడుకల్లో అన్నదానాలు....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
వినాయక చవితి సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి వేడుకలలో సందడి కొనసాగుతుంది. మండపాలలో వివిధ ఆకారాల్లో కొలువుదీరిన వినాయకులకు నిర్వాహకులు విశేష పూజలు చేస్తున్నారు. గురువారం అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని మదర్ తెరిసా యూత్ వారు గణపతి హెూమం, చిరు నగర్ లో అన్నదానం, శ్రీ విఘ్నేశ్వర వాసవి మాత కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన గణనాథుడు శోభయాత్రగా నిమజ్జన నిర్వహించారు. శోభాయాత్రలో ఆర్యవైశ్య మహిళలు సంప్రదాయ నృత్యాలు, కోలాటాల నడుమ స్వామివారిని సాగనంపారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో క్రింది రెడ్డి బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నిర్వాహకులు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన రాష్ట్ర మంత్రులు తుమ్మల... బట్టి



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. కాగా ఈ పర్యటనలో భాగంగా గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కోరినట్లు సమాచారం. రాష్ట్ర మంత్రులు తుమ్మల, బట్టి విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పక్షాన కేంద్ర మంత్రిని కలవడం పట్ల రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సాపురం కింగ్స్ అఫ్ మీర్జాపూర్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు

**-అన్నప్రసాద వితరణలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు గోపాలరెడ్డి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
మండలంలోని పడమటి నరసాపురం గ్రామంలోని యువకులు కింగ్స్ అఫ్ మీర్జాపూర్ యూత్ గా ఏర్పడి బొజ్జ గణపయ్య నవరాత్రి వేడుకలను నిర్వహించారు. గణపయ్య మండపం వద్ద భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లేళ్ల గోపాలరెడ్డి పాల్గొని ప్రారంభించారు. గ్రామంలో తొమ్మిది రోజులుగా కనివిని ఎరుగని రీతిలో విశేషా కార్యక్రమాలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించే రోజున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. 9వ రోజు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గోపాలరెడ్డి మండల ప్రజలను చల్లగా చూడాలని బొజ్జ గణపయ్యను వేడుకున్నట్లు చెప్పారు. గ్రామంలోని యువకులు కింగ్స్ అఫ్ మీర్జాపూర్ యూత్ గా ఈ సంవత్సరం జరిపిన వినాయక స్వామి నవరాత్రి వేడుకలు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలను ఆకట్టుకున్నాయి.

# ప్రజా పాలనలో పేదలకు విద్య దూరమా




**-కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు**

**-గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**

**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ 4 :**

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను సత్తుపల్లి కి తరలింపు విరమించుకోకపోతే ఆందోళన తప్పదని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక కల్లూరు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రగామయి దయానంద్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ కల్లూరు డివిజన్ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా వందమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యా సంవత్సరం ప్రారంభమైన అప్పటి నుంచి ఆశ్రమ పాఠశాలలో తరచుగా ఇప్పటికి మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అవడం బాధాకరమన్నారు విద్యార్థుల పట్ల ఆశ్రమం పాఠశాల వార్డెన్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిడి పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు మరలా పునరావతం అవుతున్నాయన్నారు ఐటీడీఓ పిఓ ఆగస్టు నెల మొదటి వారంలో ఆశ్రమం పాఠశాలను సందర్శించి ఆశ్రమ పాఠశాల మరమ్మత్తుల కోసం సుమారుగా పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్న అని చెప్పి వెళ్లిన రెండు రోజులకి ఖమ్మం జిల్లా గిరిజన డిప్యూటీ డైరెక్టర్ కల్లూరు ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లికి తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గల కారణాలను సమీక్షించకుండా కల్లూరు డివిజన్ కేంద్రంలోని గిరిజన ఆశ్రం పాఠశాలను సత్తుపల్లి కి తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు కల్లూరు లోనే గిరిజన ఆశ్రమ పాఠశాలను కొనసాగించాలని పాఠశాల మరమ్మతుల కోసం కేటాయించిన 10 లక్షల రూపాయలను దసరా సెలవుల్లో మరమ్మతులు చేయాలని ఆయన అన్నారు సత్తుపల్లికి తరలించాలని ఆలోచనలను విరమించుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు సిపిఐ కల్లూరు మండల కార్యదర్శి దామాల దయాకర్ %ూ×ూఖీ% కల్లూరు డివిజన్ నాయకులు మేము సందేశ్ తనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో సాధించిన మరో ఘనత...

**-ఎల్ఐసి అడ్వైజర్ నరసింహారావుకు ఘన సన్మానం**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**




ప్రభుత్వ రంగ సంస్థ జీవిత బీమా(ఎల్ఐసి)లో 24గంటల వ్యవధిలోనే 588107భీమా పాలసీలను విక్రయించి చరిత్రలోనే తొలిసారిగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినట్లు సంస్థ అడ్వైజర్ తేజ నరసింహారావు తెలిపారు. గురువారం సూర్య విలేకరితో మాట్లాడుతూ....జీవిత బీమా పాలసీ రంగాలలో ఎన్నో సంస్థలు ఉన్నాయని అలాంటిది ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఎల్ఐసి సంస్థ లో పని చేయడం నా అదృష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. భీమా సంస్థ సీఈఓ సిద్ధార్థ మహంతి విజ్ఞప్తి మేరకు అహర్నిశలు కష్టపడి 24 గంటల వ్యవధిలోనే అరుదైన రికార్డ్ సాధి%శీ%చటం గొప్ప వారం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన గొప్ప మహొత్తరమైన పండగ వాతావరణం లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఎల్ఐసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల పరిధిలోగల అమ్మపాలెం,తనికెళ్ల గ్రామాల పరిధిలో ఉన్న తనను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్స్ కన్వీనర్ గా ఎంపిక చేసినట్లు ఈ సందర్భంగా పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఖమ్మం బ్రాంచ్ కార్యాలయంలో కరోడ్పతి ఏజెంట్ బీమా గ్రామ్ ఏజెంట్ బికమింగ్ 25 సంవత్సరాలు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అడ్వైజర్ పని సౌత్ సెంట్రల్ జోన్ పరిధిలో మిలియన్ డే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లను అందుకున్న సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని జీవిత బీమా పాలసీ సేకరణలో ముందుండి కొత్త పాలసీల కు ప్రేరణ అవుతూ జీవన ఉత్సవ్, జీవన ఉమెన్, జీవన్ ఆనంద్,ప్యాకేజీ పాలసీలను అమ్మిన తేజవత్ నరసిం హారావు నిబద్ధతగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని తెలిపారు .సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎండి బాలాజీ నాయక్ మాట్లాడుతూ నరసింహారావు ఒక మారుమూల గ్రామమైన అమ్మపాలెం గ్రామంలో తేజవత్ లోక్య నాయక్ జానకి ల రెండో కుమారుడు. చిన్ననాటి నుండే నరసింహారావు కష్టపడే స్వభావం కలిగియుండి అందరితో కలివిడిగా ఉండటం వల్లే ఎల్ఐసి రంగంలో క్లిక్ అయ్యారని ఎన్నో ఏళ్లుగా పని చేస్తూ అసాధ్యాన్ని సాధ్యం చేస్తూ ఎల్ఐసి సంస్థలో గోల్డ్ మెడల్ సాధించిన ఆయనను అభినందించారు. డెవలప్మెంట్ అధికారి మాట్లాడుతూ.. నరసింహారావును ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ కష్టపడడి విజయాలు సాధించాలని అప్పుడే మి జీవితానికి సార్థకం అవుతుందని ఆయన అభిప్రాయపడుతూ అందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

# గంగమ్మ ఒడికి పయనమైన గణనాథుడు

**- మండలంలో కోలాహలంగా గణేష్ నిమజ్జన ఊరేగింపులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వినాయక చవితి పురస్కరించుకొని నాయక చవితి నవరాత్రి ఉత్సవాలను మండల ంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి పయనమయ్యాడు. పెనుబల్లి కోదండ రామాలయ గణేశుడు, పెనుబల్లి తూర్పు బజార్ గణపతి, వివం బంజర్ గ్రామంలో వివిధ పురవీధుల్లో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యలు తొమ్మిది రోజులు పూజలు అందుకుని విద్యుత్ కాంతులతో తీన్మార్ డప్పులతో భక్తుల నృత్యాలతో దేదీప్యమానంగా వెలుగొందుతూ వి ఎం బంజర్ పెనుబల్లి గ్రామాలలో ఊరేగుతూ గ్రామాలలోని ప్రజలకు కనులారా దర్శనమిస్తూ నిమజ్జనానికి పయనమయ్యాడు. యువతీ యువకులు, చిన్న పెద్ద ఆనందోత్సవాలతో రంగులు చల్లుకుంటూ గణనాథుని గంగమ్మ చెంతకు సాగనంపారు.

# 'గురుదేవో మహేశ్వరః' -త్రివేణి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దే క్రాంతి ప్రదాతలు ఉపాధ్యాయులు

**-ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం"విద్య" మాత్రమే:-ఝాన్సీ రాణి**

**-కుర్నవల్లి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మనిషిని పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దే క్రాంతి ప్రదాతలు ఉపాధ్యాయులు మాత్రమేనని,ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అని కురవల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి అన్నారు. గురువారం స్థానిక పాఠశాల ఆవరణలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం ఏర్పాటుకు 63 ఏళ్ల చరిత్ర ఉందని ,1962 సెప్టెంబర్ 5న మొదలు పెట్టారన్నారు. భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న తిరుత్తణిలో జన్మించారన్నారు. మనల్ని లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత విద్యా బుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారన్నారు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మన దేశ మాజీ రాష్ట్రపతి, మేధావి,విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందన్నారు .ప్రతీ ఏడాది సెప్టెంబర్ 5న గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. డాక్టర్ సర్వేపల్లీ రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శం గా తీసుకొని ఉజ్వల భవిష్యత్ కి బాటవెసుకోవాలని, జీవితం లో అత్యున్నత స్థానానికి ఎదగాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తో మొక్కలు నాటించారు..ప్రతిభా పాటవాలు ప్రదర్శించినవారికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పుల్లయ్య,వెంకయ్య,ఖాసీం,రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతు ప్రణాళికాలోపమే

**-బొంతు రాంబాబు**

**వైరా సూర్య ఆర్సిః**

ఈ సంవత్సరం భారతదేశం అద్భుతమైన నైరుతి రుతుపవనాలు చూసింది. జూన్ -ఆగస్టు వర్షపాతం చారిత్రక సగటు కుంటే 6.1 శాతం ఎక్కువగా ఉంది. జూన్ 8.9% జులై 4.8% ఆగస్టు 5.5% మే నెలలో కూడా సాధారణం కంటే 106.4 %అధిక వర్షపాతం నమోదయింది. దేశం లో 36 వాతావరణ ఉప విభాగాల్లో 33 విభాగాల్లో సాధారణ వర్షపాతం నమోదయింది. బీహార్, అస్సాం, మేఘాలయ, మరియు అరుణాచల్ ప్రదేశ్ లో మాత్రమే లోటు కనిపించింది. సకాలంలో మరియు సమానంగా కురిసిన వర్షాలు ఖరీఫ్ లో అధిక విత్తనాలను నాటడానికి దోవాదపడ్డాయి. మే నెలలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ నమోదు కావడం జూన్ లో వర్షాలు కొనసాగడం తో వ్యవసాయం ముందస్తు గా ప్రారంభం అయింది. దేశంలో వరి గత సంవత్సరం 390.80 లక్షల హెక్టార్ల విస్తీర్ణం ఉంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 7.6% పెరిగి 420.4 లక్షల హెక్టార్ల కు చేరుకోగా, మొక్కజొన్న సాగు83.58 లక్షల హెక్టార్ల నుంచి 11.7% పెరిగి 93.3 లక్షల హెక్టార్ల కు చేరుకుంది. అధిక పంట విస్తీర్ణం ముఖ్యమైన ఎరువులకు డిమాండ్ పెంచడంతో ఇది ఎరువుల అమ్మకాలను పెంచింది. ఏప్రిల్ జూలై 2025 మరియు 2024లో అదే కాలంలో యూరియా , మరియు కాంప్లెక్స్ ఎరువులు సహా చాలా ఎరువుల అమ్మకాల్లో రెండు అంకెల వృత్తిని నమోదు చేశాయి. %ణాూ% అమ్మకాల్లో 12 శాతం తగ్గుదల ఉంది. 2025 మంచి రుతుపవనాల సమయంలో ఎరువులు డిమాండ్ పెరిగినప్పటికీ సరఫరా స్థాయికి చేరుకోలేదు 2025 ఏప్రిల్- జూలైలో దేశీయ యూరియా ఉత్పత్తి గతం సంవత్సరంకంటే పడిపోయింది. మరోవైపు యూరియా మరియు డిఏపి దిగుమతులు కూడా తగ్గాయి. ఎరువుల కోరత సమస్యను మరింత తీవ్రతరం చేసాయి. ఆగస్టు 1, 2025 నాటికి ఎరువుల నిల్వలు బాగా తగ్గాయి అని ప్రభుత్వం డేటా చూపిస్తుంది. యూరియా నిలువలు గత ఏడాది ఈ సమయం లో 86.4 లక్షల మెట్రిక్ టన్నుల ఉంటే ఈ సీజన్లో 37.2 లక్షల మెట్రిక్ టన్నుల కి పడిపోయాయి. ఖరీఫ్ పంటలకు గరిష్ట వినియోగం ఉన్న జులై ఆగస్టు నెలలో సరఫరా కొరత తీవ్రంగా ఉంది. యూరియా సంచులు పొందటానికి రైతులు గంటల తరబడి క్యూలో నిలబడుతున్నట్లు దేశవ్యాప్తంగా కనిపిస్తుంది యూరియా కొరతను ఎత్తి చూపిస్తుంది. కీలకమైన విత్తనాల కాలంలో వాస్తవ కొరతను పెంచుతుందని గమనించలేదు. ఈ ఖరీఫ్ లో ఎరువులు డిమాండ్ ను ప్రభుత్వం తక్కువగా అంచనా వేసినట్లు కనిపిస్తుంది. ముఖ్యంగా నత్రజని అధికంగా ఉండే యూరియా వరి మరియు మొక్కజొన్న పంటలకు ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ రెండు పంటల సాగు విస్తీర్ణం పెరగి దీనికి విరుద్ధంగా తక్కువ యూరియా అవసరమయ్యే సోయాబీన్ మరియు పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం తగ్గుదల యూరియా డిమాండ్ ను మరింత తీవ్రతరం చేసింది. దేశవ్యాప్తంగా ఎరువులు సకాలంలో మరియు తగినంత సరఫరా చేసే కీలకమైన బాధ్యత ఎరువులు శాఖకు అప్పగించబడింది. ప్రతి పంట సీజన్ ప్రారంభానికి ముందు వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ రాష్ట్రాల వారీగా ఎరువుల అవసరాలను అంచనా వేస్తుంది. ఈ అంచనాల ఆధారంగా ఎరువులు శాఖ నెలవారి రాష్ట్రాల వారీగా మరియు కంపెనీ వారిగా సరఫరా ప్రణాళికను జారీ చేస్తుంది. యూరియా వినియోగం 2013 -14 లో 227.5 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 2024-25లో 306.67 లక్షల మెట్రిక్ టన్నుల కు బలమైన పెరుగుదలను చూపుతుంది. ఇది 36% వృత్తి అదేవిధంగా డి ఏ పి మరియు ఎన్ పీ కేఎస్ ఎరువుల ఉత్పత్తి అదే కాలంలో 110.09 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 158.7 8 లక్షల మెట్రిక్ టన్నుల కు పెరిగింది. ఇది 44% వృత్తి. యూరియా విషయం లో భారత దేశం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడి ఉంది. మొత్తం 310 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ లో 80 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి చెసుకుంటుంది .భౌగోళిక రాజకీయ పరిస్థితి ఎరువుల సరఫరాను ప్రభావితం చేసింది కొనసాగుతున్న ఎర్ర సముద్రం సంక్షోభం దేశానికి సరఫరాలో అంతరాయాన్ని కలిగించింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధం అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలను పెంచాయి. ఎరువుల మంత్రిత్వ శాఖ సంకల్పం చేసిన ప్రభుత్వ డేటా ప్రకారం జూన్ నెలలో సగటు యూరియా టన్నుకు 395 డాలర్ల గత సంవత్సరంతో పోలిస్తే 15% ఎక్కువ, ప్రపంచ మార్కెట్లో యూరియా ధర మధ్యప్రాచ్యంలో భారతదేశం యొక్క చివరి కాంట్రాక్ట్ 530 డాలర్లు టన్నుకు, ఆగస్టు 28 గురువారం మిడిల్ ఈస్ట్ ప్రస్తుతం ధర 506.25 డాలర్లు సరుకు రవాణా మరియు భీమా ఖర్చు అదనంగా టన్నుకు 30 డాలర్లు. పెరుగుతున్న ధరలు, సబ్సిడీ భారం నుంచి తప్పుకునేందుకు కేంద్రం ఎరువుల దిగుమతి పై అంత శ్రద్ధ చూపలేదని అర్థం



అవుతుంది. ఈ నేపథ్యంలో నానో యూరియా వైపు రైతులను మరలించే ప్రయత్నం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రతరం చేశాయి కానీ రైతులు తాము దశాబ్దాల గా వినియోగిస్తున్న యూరియా కోసం ప్రభుత్వాలు పై నిరసన కి దిగారు. 2024-25 లో భారతదేశ దేశీయ యూరియా ఉత్పత్తి 30.7 మిలియన్ టన్నులు మరియు దిగుమతి 5.6 మిలియన్ టన్నులు గత సంవత్సరం నుండి మంచి క్యారీ ఫార్వర్డ్ స్టాక్ కారణంగా ప్రభుత్వం 38.79 మిలియన్ టన్నుల వినియోగాన్ని నిర్వహించగలిగింది. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతటా దిగుమతి పరిమాణాన్ని విస్తరించడం బదులుగా ప్రభుత్వం ఆగస్టు మొదటి వారంలో రెండు మిలియన్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మరి సెప్టెంబర్ నాలుగు నాటికి మరో రెండు మిలియన్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయానికి ఆమోదం తెలిపింది. ప్రభుత్వ యజమాన్యంలోనే నేషనల్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ ( %చీఖీ%) ఆగస్టు 16న తూర్పు పశ్చిమ తీరాలు తీరాల్లో ఓడరేవుల్లో ఒక మిలియన్ టన్నులు యూరియా డెలివరీ తీసుకోవటానికి టెండర్ పిలిచింది. కేంద్ర ఎరువుల శాఖ,రాష్ట్ర ప్రభుత్వాలు, ఓడరేవు అధికారులు, రైల్వే మంత్రిత్వ శాఖ, మరియు ఎరువుల కంపెనీలతో క్రమం తప్పకుండా సమన్వయం చేసుకుంటూ ఏమైనా అడ్డంకులుంటే ముందుగానే పరిష్కరిస్తూ బ్లాక్ మార్కెటింగ్ ,నిల్వ, అధిక ధరలు నియంత్రించడం ,ఎరువులు మళ్లింపు పై సమర్థవంతంగా పనిచేయాల్సి ఉంది. ఆగస్టు 14 యూరియా క్లోజింగ్ స్టాక్ 2.96 మిలియన్ టన్నులు ఇది గత ఏడాది ఇదే కాలంలో పోలిస్తే 61% తక్కువ, గత ఏడాది ఏప్రిల్ జూన్ కాలంతో పోలిస్తే ఈ ఏడాది దిగుమతులు12.7 శాతం తగ్గటం మరియు దేశీయ ఉత్పత్తి 10.2 శాతం తగ్గటం మరోవైపు డిమాండ్ పెరగటం వల్ల రైతులకు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయలేక అధికారులు చేతులు ఎత్తి వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువులు ఫ్యాక్టరీ 145 పని దినాల్లో 85రోజులు ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ ప్లాంట్ సామర్థ్యం సంవత్సరానికి12 లక్షల టన్నులు తెలంగాణ రాష్ట్ర కేటాయింపులపై తీవ్ర ప్రభావం చూపింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు కేంద్ర ప్రభుత్వ ఎరువులు శాఖ ఇప్పుడు చైనా, మొరాకో, సౌదీ అరేబియా దేశాలతో చర్చలు జరిపి దిగుమతి ఒప్పందాలు చేస్తుంది. దేశం లో 11 రాష్ట్రాల్లో యూరియా కోరత ఏర్పడింది ఇది పంట దిగుబడి పై ప్రభావం చూపి రైతు ఆదాయం పడిపోతుంది.

## కాకర్లపల్లి గ్రామ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**-శీలం సత్యనారాయణ రెడ్డి , సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి**

**కల్లూరు సెప్టెంబర్04(సూర్య న్యూస్):**

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కాకర్ల పల్లి గ్రామంలో ఇంటి స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్నారు. ఇంటి స్థలాల సమస్యలపై గతంలో అనేక పర్యాయాలు అధికారులకు, రాజకీయ నాయకులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం దక్కలేదన్నారు. ఈ గ్రామంలోనే ఎన్టీఆర్ కాలువ నిరుపయోగంగా ఉన్నదన్నారు. సింగరేణి మట్టి తో




పూడ్పించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇంద్రమిల్లి మంజూరు చేయాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు సర్వే చేసి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో 13 గ్రామాలలో డి యం ఎఫ్ టి నిధులతో రీడింగ్ మరియు లైబ్రరీ (కమ్యూనిటీ హాల్ ) ఒక్కొక్క దాని నిర్మాణం కోసం 25 లక్షల రూపాయలతో శాంక్షన్ అయిందన్నారు. కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తికాకుండానే వదిలేయడంతో పిచ్చి మొక్కలతో శిథిలావస్థలో ఉన్నాయన్నారు, ప్రభుత్వం స్పందించి కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. కాకర్లపల్లి గ్రామంలో 11 కెవి లైన్ సత్తుపల్లి నుండి కాకర్లపల్లి ఎస్సీ కాలనీ మీదుగా వెళ్లడంతో కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్నారు. ఇందిర మేలు పిల్లలు లెవెల్ వరకు వచ్చి లాబీ వేసుకోవడానికి వీలు లేకుండా కరెంట్ లైన్ ఉందన్నారు. లెవెన్ కె.వి లైన్ తొలగించి వేరే మార్గం లో వేయించాలన్నారు. ధర్నా అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ గారు స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి, కావూరి వెంకటేశ్వరరావు, ఆంగోతి చిట్టెమ్మ, బెజవాడ లక్ష్మీనారాయణ, దాట్ల రాంబాబు, రమాదేవి, సీతా మహాలక్ష్మి, ఫరీదా, కొంగల కృష్ణయ్య, సతీష్, లక్ష్మి, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే..

**-తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలిని సన్మానించిన**
**-పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్,**
**-అకడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో గరువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్, అకడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ తొలత తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలు



కుమారి మేడంకు ఘనంగా సన్మానించి గురువు పట్లకు తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అతడు నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడన్నారు. ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావిస్తూ.. తన భవిష్యత్తుకు ఆయన అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తరువాత గురువు ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాహ్నవి,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు: తహసిల్దార్ రవికుమార్..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**





గ్రామాల్లో కొలువైయున్న గణేష్ మండపాల్లోని విగ్రహాలు నిమజ్జనానికి అన్ని గ్రామాల్లో. సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని, ఎందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. కూసుమంచి లోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ పంచాయతీరాజ్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లు తీసుకోవాల్సిన వాటిపై తహసిల్దార్ పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన కమిటీలు సాయంత్రం నాలుగు గంటల లోపు నిమజ్జనం చేయాలని, నిమజ్జన సమయంలో చిన్న పిల్లలు రాకుండా చూసుకోవడంతో పాటు స్థానిక చెరువుల్లో స్నానాల కోసం దిగటం వంటివి చేయరాదన్నారు. ఊరేగింపు సమయంలో రోడ్ల పైన ఉన్న విద్యుత్ వైర్లను చూసుకొని శోభాయాత్ర నిర్వహించాలని, పాలేరు రిజర్వాయర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందన్నారు. కనుక ఎవ్వరు అక్కడ నిమజ్జనం చేయడానికి వీలు లేదన్నారు. గ్రామాల్లోని చెరువులు కుంటలు కూడా ఇటీవల వర్షాలకు పూర్తిగా నిండి ఉండడంతో నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కూసుమంచి గంగాదేవి చెరువు వద్ద మండలంలోని విగ్రహాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్న బారికేటింగ్, గజ ఈతగాళ్లు, లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమజ్జన సమయంలో ఇతరులకు ఇబ్బంది కలుగకుండా భక్తులు సహకరించాలని కోరారు... కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, ఎస్సై నాగరాజు, కూసుమంచి పంచాయతీ సెక్రెటరీ నీరజ, ఇరిగేషన్ ఫైర్ శాఖలు సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## -నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్ ను అమలు చేయాలి డీవైఎఫ్ఐ నేత చింతల రమేష్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 4)స్టీల్ ప్లాంట్ కు కావలసిన వనరులు ఉన్న బయ్యారం లో ఉక్కు పరిశ్రమ నెలకొల్పి ఈప్రాంత యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల రమేష్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లి లో డివైఎఫ్ఐ కారేపల్లి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ అధ్యక్షతన కారేపల్లి మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చింతల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు,జాబ్ క్యాలెండర్,నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్న అమలు చేయడం లేదన్నారు.జిల్లాలో మాదారం డోలమైట్ మైన్స్ ను అభివృద్ధి చేసి, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించాలని యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశాడు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం డీవైఎఫ్ఐ ఉద్యమించనున్నట్లు తెలిపారు. అగస్టు 31న ఖమ్మంలో జరిగిన డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా మహాసభలో నిరుద్యోగుల, యువత, విద్యార్థుల సమస్యలపై అనేక తీర్మానాలు చేశామన్నారు. మహాసభల జయప్రదానికై సహకరించిన ప్రతి ఒక్కరికి డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు ఆదేర్ల రమేష్,మెట్టెగనపుల సాంబ,గజ్జెల సంపత్, చినుముల కమలాకర్, ధబడం పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో 108 రకాల వంటలతో వినాయకుడికి పూజలు..

## అన్నదానంను ప్రారంభించిన అన్నమయ్య సేవా సమితి





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని బోడ్రాయిబజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు మంగళవారం అష్టోత్తర పూజ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, విగ్రహదాత అంబాల వెంకన్న, సరస్వతి దంపతులు, కమిటీ సభ్యులు..పీటల మీద కుర్చోని 108 రకాల వంటలు, పిండివంటలు, స్వీట్లు, కూరలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. పూజారి చిలకమర్రి స్వామినాథ్ అద్భుతంగా పూజలు చేసి ఆశీర్వదించారు. పదుల సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల వెంకన్న, సత్యవతి, పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, పంజాల రాజేష్, ఉషా దంపతులు, ఐతగాని రంగయ్య, ముద్రబోయిన వెంకటనారాయణ, వీరబాబు, సైదులు, మీరా, బెజవాడ శ్రీకాంత్, త్రివేణి, ఐతగాని కోటి, కొండం వెంకన్న మౌనిక, సాయి ప్రియా, శైలజ, శ్రావణి, యశ్విత, శరణ్య, అనసూర్య, రేష్మ, రిహాన్, శిరిషా, సాయిశ్రీ, పాల్గొన్నారు.

**అన్నదానం ప్రారంభించిన అన్నమయ్య సేవా సమితి**

జీళ్ళచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ అన్నదానం కార్యక్రమంలో అన్నమయ్య సేవా సమితి సభ్యులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. బోడ్రాయి బజారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 2000మందికి అన్నదానం చేశారు. గ్రామం మొత్తం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు మందుల బజార్ లో 48 రకాల నైవేద్యాలతో వినాయకుడికి పూజలు..

## -అన్నదానంను ప్రారంభించిన ఇంటూరి శేఖర్ రావు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలం లోని జీళ్ళచెరువు గ్రామం లోని మందులబజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు గురువారం సెమిఅష్టోత్తర పూజ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, కమిటీ సభ్యులు..పీటల మీద కుర్చోని 48 రకాల వంటలు, పిండివంటలు, స్వీట్లు, కూరలు నైవేద్యాలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ పూజలు చేసి ఆశీర్వదించారు. పదుల సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు.

**అన్నదానం ప్రారంభించిన ఇంటూరి శేఖర్ రావు**

జీళ్ళచెరువు గ్రామంలోని మందుల బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఇంటూరి శేఖర్ రావు, సంధ్య దంపతులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. మందుల బజారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 1000మందికి అన్నదానం చేశారు. గ్రామం మొత్తం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ దంపతులు, గాదే వెంకటేశ్వరావు, పోటు వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీకాంత్, పెండ్ర ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, జి వీరబాబు, వెంకటేశ్వర్లు, ఉపేందర్, ఉప్పయ్య, హరీష్, వెంకన్న, జి. వెంకన్న, రిక్కి, రమేష్, సత్యం, గురువులు, పెద్ద గురువులు, వాడపల్లి గోపాల్, తరుణ్, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సాయి గణేష్ ఉత్సవం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

## – సత్రం బజారులో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పువ్వాళ దుర్గాప్రసాద్

**సూర్య మేజర్ న్యూస్:–**





వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు సత్రం బజార్లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 12 అడుగుల విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ గణనాధునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరితో పాటుగా మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు లయన్స్ క్లబ్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఉండ్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ పొదిలి హరినాథ్ అబ్దుల్ సయ్యద్ అన్వర్ పువ్వాళ్ళ రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ పొదిలి హరినాథ్ తోటకూర శ్రీకాంత్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటం పట్ల ఉత్సవ కమిటీ వారిని అభినందించారు భక్తులు అన్న ప్రసాదం స్వీకరిస్తే ఎంతో మంచిదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బోళ్ళ గంగారావు పమ్మి అశోక్ పల్లపు కొండలు ఐ వి నాగేశ్వరరావు వీరశెట్టి సీతారాములు రాచకొండ సాయినాథ్ కుమార్ బాధారు నాగరాజు నంబూరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**-శాలువాలతో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం చేసిన లింగాల నారాయణ (మారేష్), వాణి దంపతులు**

**-గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో మొక్కలను నాటిన మట్టా దంపతులు**





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 4 :** మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీరామ్ పురం కాలనీలో వినాయకుని ఎనిమిది రోజులు పూజల్లో భాగంగా తొమ్మిదో రోజు అనగా గురువారం శ్రీరాంపురం కాలనీ వాసుల ఆధ్వర్యంలో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ (దంపతులు) చేతులు మీదుగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు అందులో భాగంగా అటు ప్రక్కనే ఉన్న గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో వారు మొక్కలను కూడా నాటారు అనంతరం విద్యార్థినిలు మెనూ గురించి వారు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు అనంతరం మట్టా దంపతులకు శ్రీరాంపురం కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సాంబశివుడు ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కల్లూరు ప్రముఖ చేపల వ్యాపారి లింగాల నారాయణ (మారేష్) వాణి దంపతులు కుమారుడు లింగాల గోపి లింగాల వీరాంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజబోయిన శ్రీనివాసరావు మేరుగు వేలాద్రి మెరుగు సతీష్ శ్రీరాంపురం కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు దంతాలకు దక్కిన అరుదైన గౌరవం

**కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 4 :**



మండల పరిధి చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోగల రవికంపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ కుతెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయ అవార్డు2025 కు ఎంపిక కావటం జరిగింది శుక్రవారం ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ శిల్ప కళావేదిక లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఇట్టి అవార్డును అందుకున్నట్లు సుధాకర్ తెలిపారు. బడిబాట బైక్ యాత్ర ద్వారా పిల్లల సంఖ్య పెంచడానికి కృషీ చేయడం, విద్యాబోధనలో నూతన పద్ధతులు పాటించడం, పాఠశాల అభివృద్ధిలో సమాజాన్ని భాగస్వాములుగా చేయడం, విద్యాభివృద్ధిలో సోషల్ మీడియా వినియోగం., పాఠాలను నాటికల రూపం లోకి మార్చి పిల్లలచే యాక్ట్ చేయించడం, వివిధ రకాల అవగాహన యాత్రలచే సమాజాన్ని జాగృతం చేయడం. మొదలగు అంశాలలో ప్రతిభ చూపడంతో ఈ అవార్డ్ కు తనను ఎంపిక చేసినట్లు సుధాకర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో కేవలం సుధాకర్ మాత్రమే ఎంపిక అవడం పట్ల కల్లూరు మండల విద్యాశాఖాధికారి పి నివేదిత, వివిధ ఉపాద్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సుధాకర్ ను అభినందించారు విషయం తెలుసుకున్న చెన్నూరు గ్రామ ప్రజలు సుధాకర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# గొర్రెల, మేకల దొంగల అరెస్టు

**-చోరీ సొత్తు స్వాధీనం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 4)మండలంలో గొర్రెలు, మేకలు,కోళ్ళ ను దొంగిలిస్తున్న వ్యక్తులను కారేపల్లి పోలీసులు గురువారం పట్టుకున్నారు.దీనికి సంబంధించి కారేపల్లిలో సీఐ తిరుపతిరెడ్డి కేసు వివరాలను విలేకరులకు వివరించారు.కారేపల్లి ఎస్సై బైరు గోపి ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఉదయం ఉసిరికాయలపల్లి సింగరేణి ఓసి మూలమలుపు వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇల్లందు ఓసి గుట్ట నుండి అనుమానస్పదంగా ఒక ఆటో,రెండు బైకులు రావడంతో వాటిని ఆపి తనిఖీ చేయగా ఆటోలో ఒక గొర్రెపోతు ఉన్నది. అనుమానంతో వారిని విచారించగా దూడిమెట్ల శివయ్య, ఎల్లబోయిన సురేష్, ఎల్లవుల గోపి, జంగిడి ప్రకాష్ నలుగురు కలిసి గత కొద్ది రోజుల నుండి ఉసిరికాయలపల్లి, సీతారాంపురం, శాంతినగర్ గ్రామాలలో చుట్టుపక్కల ప్రాంతాలలో మేక పోతులు గొర్రెలు మరియు గొర్రె పోతులు కోళ్లు లను దొంగతనాలు చేసి వాటిని ఇల్లందు మరియు టేకులపల్లి ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మకం చేస్తున్నట్లు తెలిపారు.గొర్రెపోతును అమ్ముకుందామని తీసుకెళ్తున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 4 కేసులకు సంబందించిన ప్రాపర్టీ తో పాటు ఆటో, రెండు మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసినట్టు తెలిపారు. స్వాదీనపర్చుకున్నట్లు సీఐ తిరుపతిరెడ్డి తెలిపారు .నిందితులను రిమాండ్ నిమిత్తం జ్యుడీషియ కస్టడీ కి తరలించినట్లు తెలిపారు.

# ఒత్తిడికి తలొగ్గే సుంకం రద్దు

**-వ్యవసాయ రంగంపై మోడీ వివక్ష**

**-కేంద్ర వైఖరి వల్లే యూరియా కొరత**

**-సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళనలో బాగం**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి పత్తిపై దిగుమతి సుంకాన్ని రద్దు చేశారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం -అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. పత్తిపై సుంకాన్ని తగ్గించడం వల్ల దేశ వ్యాప్తంగా పత్తి ధరలు తగ్గి పత్తి పండించే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు వామపక్ష రైతు సంఘాల -ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ పత్తి దిగుమతి పై సుంకాన్ని రద్దు చేయడాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో పత్తి ప్రధానమైన వాణిజ్య పంట అని దేశంలో 130 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేస్తున్నారని తెలంగాణలో కూడా 20 లక్షల హెక్టార్లలో రైతులు పత్తిని సాగు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి రైతులకు అండగా ఉంటామని ప్రకటించిన మోడీ 19న సుంకాన్ని రద్దు చేయడం శోచనీయమన్నారు. -సుంకం రద్దు చేయడం వల్ల దేశంలో పత్తికి ధర తగ్గి కోట్లాది మంది పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. 11 ఏళ్ల మోడీ పాలనలో వ్యవసాయ రంగం పట్ల వివక్ష తప్ప సానుకూల స్పందన ఏనాడు కనపర్చలేదన్నారు. 11 సంవత్సరాల మోడీ పాలనలో కార్పొరేట్ కంపెనీలకు -రూ.26 లక్షల కోట్లు మాఫీ చేశారు కానీ దేశ వ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఒక్క రూపాయి రద్దు చేసిన పాపన పోలేదన్నారు. దేశంలో -సగటును రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వం స్పందించే పరిస్థితిలో లేదని రోమ్ నగరం తగలబడుతుంటే -న్యూరో చక్రవర్తి ఫిడెల్ వాయించిన చందంగా మోడీ వ్యవహరిస్తున్నారని బాగం హేమంతరావు తెలిపారు. కేంద్రం ఎరువులపై సబ్సిడీలను -ఎత్తివేసిందని 87339 కోట్ల రూపాయల సబ్సిడీలను తగ్గించిందని ఇదే సమయంలో ఉత్పత్తి ఖర్చు పెరగగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గాయని ఆయన తెలిపారు. యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ పుణ్యమేనని ఖరీఫ్ లో 11 లక్షల టన్నుల యూరియా అవసరం కాగా 9.8 -లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తానన్నారని కానీ కేవలం 5.20 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని ఆయన తెలిపారు. -సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రైతాంగ సమస్యలపై దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు హేమంతరావు తెలిపారు. -ఆందోళన అనంతరం డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా -సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, ప్రగతిశీల రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్, వివిధ సంఘాల నేతలు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, బాగం ప్రసాద్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, జాగర్లమూడి రంజిత్, యంగళ ఆనందరావు, పుచ్చకాయల సుధాకర్, అమరనేని వీరభద్రం, జంగాల ఉపేందర్, పి.వెంకటనర్సయ్య, శ్రీను, కృష్ణ, సత్యనారాయణ, శ్రీనాథ్రెడ్డి, చారి, దేరంగుల లక్ష్మ య్య, చింతల ఆదినారాయణ, వెంకయ్య, వెంకటేశ్వర్లు, దొండపాటి నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతి, ఎస్కె మీరా, సుదర్శన్రెడ్డి, బజ్జూరి వెంకట్రామిరెడ్డి, ఎస్కె ఖాసీంసాహెబ్, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి ఉన్నతపాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



కూసుమంచి ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరస్వామి మాట్లాడుతూ.. గురువు అంటే జ్ఞానాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించే వ్యక్తి అన్నారు. “గు” అంటే అజ్ఞానం, “రు” అంటే నాశనం చేసే తేజస్సు అని అర్థం, కాబట్టి అజ్ఞానాన్ని తొలగించి, వెలుగును ప్రసాదించేవాడు గురువు అన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదన్నారు. విద్యార్థుల పట్టుదలకు, సాధించాలనే తపనకు గురువు మార్గదర్శకం తోడైతే వారు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నా ఒక తరాన్ని ముందుకు నడిపించాలన్నా అది గురువులకే సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఘనంగా శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం

**-విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

**-ఘనంగా "టీచర్స్ డే"**















**ఖమ్మం (సూర్య బ్యూరో):**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం సెప్టెంబర్ 5%ష్ర% ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో ఒకరోజు ముందుగా టీచర్స్ డే సందర్భంగా ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని తరగతులలో బోధన నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ గా, ఉపాధ్యాయులుగా, సబ్ స్టాఫ్ గా విద్యార్థులే విధులు నిర్వహించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు బోధన నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. చీరకట్టు, పంచ కట్టులు ధరించి తమ బోధన అనుభవాన్ని చూపడం అందర్నీ ఆకర్షించింది. పాఠశాలలోని 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా రోజంతా తరగతులు నిర్వహించారు. తొలుత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే మహోన్నతమైనదని తెలిపారు. శిష్యులను తరతమ భేదాలు లేకుండా ఉన్నత స్థాయిలో రాణించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడు తొలుత సంబరపడేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. నూతన,ఆధునిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ ఉపాధ్యాయులు నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యను అందిస్తూ దేశ, విదేశాలలో విద్యార్థులు అత్యుత్తమంగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నారని, ఇది కేవలం ఉపాధ్యాయ వృత్తికే సాధ్యమని వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకి బహుమతులు ప్రదానం చేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# 'గురుదేవో మహేశ్వరః' -త్రివేణి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు గ్రామంలోని గౌతమి కాన్సెప్ట్ స్కూల్లో గురు పూజోత్సవం

**- సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

**- సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి**

**- ఉపాధ్యాయులకు సన్మానం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలోని గౌతమి కాన్సెప్ట్ స్కూల్లో సెప్టెంబర్ 5న గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా గురువారం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి యేటా విద్య నేర్పే ఉపాధ్యాయులను, అధ్యాపకులను సన్మానించి గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సారి కూడా విద్యార్థులంతా కలిసి తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు.

ఈ కార్యక్రమంలో గౌతమి కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ పొడుగు



ఉపేందర్ తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ గ్రామం లో వినాయక నిమజ్జనం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు"



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

" తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామం లో శ్రీ ఆంజనేయ గుడి సమీపంలో హనుమాన్ యూత్ ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని గురువారం నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు". నిమజ్జనం అంగరంగ వైభవం గా సాగింది. తొమ్మిది రోజులు పూజలు అందుకొని గణనాథుడు వీధి వీధి తిరుగుతూ ఆటపాటలతో కోలాటాలతో మంగళ హారతులతో గణనాథునికి పూజలు నిర్వహించారు. యువకులు మహిళలు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ గణానాథుని నిమజ్జనానికి తీసుకొని వెళ్లారు గ్రామ ప్రజలు గణనాథుని ఊరేగింపుని తిలకించి పులకరించిపోయారు భక్తిశ్రద్ధలతో నిండిపోయి ఉంది. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, నల్లమల్ల నిరన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం శ్రీధర్, చింతలపూడి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దల సుధాకర్, కుమ్మరి కుంట్ల నాగరాజు,బెల్లం విజయ్, అర్తిమల్ల లక్ష్మీనారాయణ, గోవింద వెంకటనారాయణ, గోవింద వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్, గోవింద వీరభద్రం, గోవింద ఉప్పలయ్య, గుంటేటి వెంకటేశ్వర్లు, గుండమాల మోహన్ రావు, వంగూరి ఉపేందర్, పోలపొంగు లక్ష్మయ్య, తాళ్లూరి బ్రహ్మం, గోవింద బిక్షం, గద్దల సురేష్. హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు. చెరుకుపల్లి ఇసు మధు, గోవింద బన్ను, గోవింద సాగర్, గోవింద నరేష్, కలకొండ వీరబాబు,గోవింద బబ్లు, పుచ్చకాయల మహేష్, సుంచు సాయి, వేమూరిఅచ్చయ్య,వేమూరి సందీప్ ఎర్రగడ్డ గ్రామంలోని కోలాట బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య






**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం పాత కారాయగూడెం తండాలో విషాదం నెలకొంది. పాత కారాయగూడెం తండాకు చెందిన గుగులోతు శిరీష (23) హైదరాబాదులో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ తెలిపారు. ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్ పూర్తిచేసుకుని హైదరాబాదులో గత మూడు నెలలు క్రితం సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం పొందింది. హైదరాబాదులోని అమీర్ పేటలో మృతురాలు శిరీష బుధవారం తాను ఉంటున్న హాస్టల్ గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పెనుబల్లి మండలం లంకసాగర్ గ్రామానికి చెందిన ఒక యువకుడితో ప్రేమ వ్యవహారమే శిరీష ఆత్మహత్యకు కారణంగా మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. మాదాపూర్ పిఎస్ పరిధిలో కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం గురువారం విఎం బంజర్ పోలీస్ స్టేషన్ వద్ద మృతురాలి బంధువులు కుటుంబ సభ్యులు మృతురాలు శిరీషకు న్యాయం జరగాలని పోలీస్ స్టేషన్ బయట మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్ ని నిలిపి ఆందోళన చేపట్టారు. ఎస్సై వెంకటేష్ ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

# పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-లబ్ధిదారుల అనుమతితోనే పశువుల కొనుగోలు చేపట్టాలి**
**-ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా భీమా సౌకర్యం కల్పించాలి**
**-పాడి పశువుల రీసైక్లింగ్ పాల్పడకుండా పటిష్ట చర్యలు**
**-ఇందిరా మహిళ డెయిరీ టీం సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్ని దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం - మధిర, సెప్టెంబర్-04:**

ఇందిరా మహిళ డైరీ లబ్ధిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మధిర నియోజకవర్గం లో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టు గా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు. పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో




లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించి డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని, ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు.పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు.పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు




తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూసి, ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్. సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి, మధిర తహసీల్దారు మండల రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపీడివోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ.....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-ఎంపికైన గ్రామపాలన అధికారుల నుండి ఆప్షన్ ఫారం స్వీకరణ**
**-పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించి, ఆప్షన్ ఫారం లను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్ లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందని, ఇటీవల నిర్వహించిన పరీక్షలో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నారని తెలిపారు.3 సంవత్సరాల తర్వాత మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏలు రావడం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని, ఎప్పటికప్పుడు నియతకాల నివేదికలు సమర్పించాల్సి ఉండేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామీణ ప్రాంతం నుంచి మరోసారి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరపున గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఓ బాధ్యతతో పనిచేసే వారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ



బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో అప్పగిస్తున్నదని, అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మనల్ని మనం నిరూపించుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామపాలన అధికారులకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తామని అన్నారు. శుక్రవారం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న వెంటనే 15 రోజులలో విధులలో చేరాలని అన్నారు. శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్డర్ తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, డి.ఆర్.ఓ. లు ఎంపికైన గ్రామపాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, జిల్లా క్రీడా అధికారి/రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**- బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు**
**- దేవభక్తుని ఆధ్వర్యంలో మహా అన్నదానం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







అన్నం పరబ్రహ్మస్వరూపమని, ఎదుటివారి కడుపు నింపేందుకు అన్నదానం చేయడం దేవుడు తనకిచ్చిన అదృష్టమని బీఆర్ఎస్ ఖమ్మం నగర యూత్ ప్రెసిడెంట్ దేవభక్తుని కిషోర్ బాబు అన్నారు. ఖమ్మంలోని 8వ డివిజన్ గోపాలపురం రామాలయం నందు గల వినాయకుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ కొత్త కాలనీ, వైయస్సార్ కాలనీలోని డబల్ బెడ్ రూమ్ ల నందు గల వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమానికి కిషోర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారని, అన్నదాన కార్యక్రమాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ నవరాత్రుల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా భక్తులు నవరాత్రులను విజయవంతం చేశారని, వారికి అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. అందుకోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడో సురేష్ నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కందాల వీరేంద్ర గౌడ్, 8వ డివిజన్ నాయకులు జాలఅభిజిత్, వడ్రానపు శీను,చింతల భాస్కర్, అజ్మీర్ గాంధీ, రామ కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పమ్మి రమేష్, రాము, సతీష్, పాషా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నతమైన సేవ.. ఉపాధ్యాయ వృత్తి - మాజీ ఎంపీ నామ

**-గురువులే భవిష్యత్ మార్గనిర్దేశకులు - మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



భారతదేశ మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ ఐదు న దేశవ్యాప్తంగా గురుపూజోత్సవం తో పాటుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న తరుణాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం గురువులదని, మనకు మార్గనిర్దేశం చేసే వారు గురువులేనన్నారు. ఒక మంచి గురువు తరం భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి కలిగి ఉంటారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు తన ఆలోచనలతో, తత్వబోధనలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన పాఠాలు, తత్వాలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు గురువుల పట్ల మరింత గౌరవం చూపాలని, పాఠశాలలు, కళాశాలలు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి వేదికలగా మారాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లెర్నింగ్ పెరిగిన, జీవన విలువలను అందించేది గురువులే అని, గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న గురువులకు మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవ అని మన సమాజ అభివృద్ధి, దేశ ప్రగతికి కోసం విద్యా వెలుగులు పంచుతున్న గురువులకు నామ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుపేద ముస్లిం మైనార్టీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి..

**-వక్ఫ్ భూములను పరిరక్షించి తక్షణమే పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలి.**
**-ముస్లిం మైనార్టీల జీవన ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి..**
**-ఉర్దూఘర్ షాధీఖానాలో జరిగిన సమావేశం అనంతరం ఆర్.పి.వి. జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికు వినతిపత్రం అందజేత.**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
నిరుపేద ముస్లిం మైనార్టీల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించి ముస్లిం మైనార్టీల కు ఆసరాగా నిలవాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఉర్దూ ఘర్ షాది ఖానాలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల నిరుపేద ముస్లిం మైనార్టీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదేవిధంగా వక్ఫ్ భూములను అర్హులైన నిరుపేద ముస్లిం మైనార్టీలకు అందించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈభూములను పరిరక్షించి నిరుపేద ముస్లిం మైనార్టీలకు అందేవిధంగా చూడాలని కోరారు. ఈఅంశంపై వక్ఫ్ బోర్డు సీఈవో ను కలిసి వినతులను అందించ నున్నామని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కారం జరిగే వరకు తమ సంస్థ ఆధ్వర్యంలో శాంతియుత ఉద్యమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో నేమ్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ముస్లిం మైనార్టీలకు మైనార్టీ కార్పోరేషన్ ద్వారా అర్హులైన నిరుపేదలకు రుణాలు అందించి ఆసరాగా నిలవాలని, అర్హులైన నిరుపేద ముస్లింల%శీ%దరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ముస్లిం మైనార్టీ జనాభా దామాషా ప్రకారం ఖమ్మం నగరంలో వన్ టౌన్, టూ టౌన్, త్రి టౌన్ ప్రాంతాలలో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా షాదీఖానాలను నిర్మించి అందించాలని, ఖమ్మం కార్పోరేషన్లో మరొక నూతన జనాజా వాహనం, ఖమ్మం రూరల్ మండలంలోని నూతన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఒక నూతన జనాజ వాహనాన్ని ఏర్పాటు చేసి ఖమ్మం జిల్లాకు చుట్టూ 15 కిలోమీటర్ల మేర పరిధి విధిస్తూ ధనజ వాహనాల సేవలను అందుబాటులోకి తేవాలన్నారు. అనారోగ్య%శీ%తో చనిపోయిన వారి కుటుంబాలలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ప్రభుత్వ అధికారిని ఏర్పాటు చేసి రెండు రోజుల్లో మరణ ధృవీకరణ పత్రాన్ని లబ్ధిదారులకు అందజేసి ఒంటరి మహిళ పింఛన్ ను తక్షణమే అమలు చేయాలని కోరారు. దివ్యాంగులకు సదరం క్యాంపుల శిబిరానికి చెందిన స్లాట్ బుకింగ్ విధానాన్ని మీసేవ సేవలను ప్రతి రోజూ బుకింగ్ సేవలు అందుబాటులో ఉంచాలని, విద్యార్థులకు కుల, ఆదాయ, నివాస, జనన, మరణ ధృవీకరణ పత్రాలను మీసేవ ద్వారా ఆన్లైన్ అనంతరం అధికారులు విచారించి రెండు లేదా మూడు రోజులలో ధృవీకరణ పత్రాలను లబ్దిదారులకు అందజేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రభుత్వ అధికారులు తమ పని విధానపు సేవలను పునః సమీక్షించుకునే చర్యలు చేపట్టాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో బయోమెట్రిక్ సేవలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని, అర్హులైన నిరుపేద ముస్లిం మైనార్టీలకు వక్ఫ్ భూములను అందించాలి. అన్యాక్రాంతము చేసిన వారిపై విచారణ జరిపించి వక్ఫ్ భూములలో పాగా వేసిన వారిని తొలగించాలన్నారు.షాదీఖానా లో జరిగిన సమావేశానంతరం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసి భవనంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డిను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు హనీఫా, నశ్రీన్ నాజ్రీన్, అస్మా, ముంతాజ్, షాహీన్, రఫీయా, మెహరాజ్, సుల్తానా, షాహీన్, నాయకులు మదార్ సాహెబ్, యాకుబ్ భాయ్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఖమ్మం టూ టౌన్ బాధ్యులు అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.



# పక్కా సమాచారంతో పట్టుబడ్డ నకిలీ ఆర్టీవోలపై కేసు నమోదు..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
నకిలీ ఆర్టీవోలైన నలుగురు వ్యక్తులను రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ముష్క రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 3న అర్ధరాత్రి %ూ వా 08 ఖఙీ% 3335 అనే నెంబర్ గల లారీనీ మార్గమధ్యలోని రూరల్ మండలం అరేంపుల గ్రామ శివారులో కట్టుకూరి నవీన్, జాటో సాగర్, దంతాల వెంకట్ నారాయణ, కత్తుల మోహన్ లు మేము ఆర్టీవో అధికారులమని లారీ ఆపి వారి నుంచి అక్రమంగా డబ్బులు అడగడంతో అనుమానం వచ్చిన లారీ డ్రైవర్ రూరల్ పోలీస్లకు ఫిర్యాదు చేశాడు. స్పందించిన రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పై నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. పై నలుగురు నిందుతులు తిరుమలాయపాలెం మండలంలో ఓ హోటల్ లో యజమానిని బెదిరించి 8వేలు వసూలు చేశారు. నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ ఎం రాజు తెలిపారు.

# జనార్ధన్ రావు చిత్రపటానికి దండి నివాళి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలం ఆరంపుల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ సానుభూతిపరుడు బండి జనార్ధన్ రావు ఇటీవల మృతి చెందారు. కాగా గురువారం ఆయన నివాసంలో దశదిన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ హాజరై ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్ , సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం నాయకులు ఎల్లపల్లి శంకరయ్య, గ్రామ శాఖ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు , సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జులు శివ ,రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# కెరియర్ మార్గనిర్దేశం - విద్యార్థుల విజయానికి దిశ

**-ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, ఖమ్మంలో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని సాంకేతిక మహిళల కళాశాల లో గురువారం నాడు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు భవిష్యత్ వృత్తి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, పోటీ పరీక్షలకు సన్నద్ధత, అలాగే కెరీర్లో విజయాన్ని సాధించడానికి అవసరమైన సూచనలు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు అవగతం చేశారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఇంపాక్ట్ బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రస్తుత వేగంగా మారుతున్న వృత్తి ప్రపంచంలో నిరంతర అధ్యయనం, ఆత్మవిశ్వాసం, అనుకూలత అత్యవసరమని తెలిపారు.ఈ సందర్భంగా ఐసిఐ నేషనల్ సెక్రెటరీ అప్పన్నగిరి వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు, మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా మీరు పొందిన మార్గదర్శకత్వాన్ని ఉపయోగించి, మీ సామర్థ్యాలను మరింత అభివృద్ధి పరిచుకోవాలని, కష్టపడి పనిచేయడం, ఆత్మవిశ్వాసం, మరియు విలువలతో కూడిన వ్యక్తిత్వం విజయానికి దారితీస్తుందని, మీరు చదువులో మాత్రమే కాకుండా, సమాజానికి ఉపయోగకరమైన, విలువలతో నింపబడిన వ్యక్తులుగా ఎదగాలని తెలిపారు .
ఈ సందర్భంగా ఐసిఐ రీజనల్ డైరెక్టర్ సాయం సాయిబాబు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు, ఈ కాలంలో విద్యార్థులు సుదూర భవిష్యత్తులో విజయవంతమైన వృత్తి జీవితాన్ని సాధించాలంటే కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే సరిపోవదు. వ్యక్తిత్వం, సమర్థత, నైపుణ్యాలు మరియు వ్యక్తిగత సామర్థ్యాలను కూడా అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమని, ఇక్కడ జీవిత నైపుణ్యాలు విద్యార్థుల వృత్తి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐసిఐ రీజనల్ ప్రెసిడెంట్ కె. తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల వృత్తి అభివృద్ధిని మరింత సమర్థవంతంగా చేయడానికి కెరీయర్ గైడెన్స్ ప్రోగ్రాములు భవిష్యత్తులో కొత్త, సాంకేతిక ఆధారిత మార్గాలను అనుసరించనున్నాయని, ఈ కార్యక్రమాలు కేవలం ఉద్యోగ సూచనలకు పరిమితం కాకుండా, విద్యార్థుల వ్యక్తిత్వం, నైపుణ్యాలు, మరియు పరిశ్రమ అనుభవాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి దోహదపడతాయని, విద్యార్థుల కోసం కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాములు భవిష్యత్తులో సమర్థవంతమైన, జ్ఞానసంపన్నమైన మరియు విజయవంతమైన వృత్తి వ్యక్తులుగా మారడానికి కీలకంగా ఉంటాయని సూచించారు, విద్యా సంస్థలు ఈ కార్యక్రమాలను ప్రాధాన్యంగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు సాధనలో మద్దతు అందించగలవని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మీరు మీ సామర్థ్యాలను గుర్తించవచ్చని, లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించవచ్చని, మరియు విజయం సాధించడానికి కావలసిన మార్గదర్శకత్వాన్ని పొందుతారని, విద్య, క్రమశిక్షణ, మరియు సానుకూల దృక్పథం కలిగి ఉండటం మాత్రమే కాకుండా, ప్రయత్నం మరియు ఆత్మవిశ్వాసం విజయానికి ముఖ్యమైన మూలస్తంభాలని, విఫలతలను భయపడవద్దని, అవి మీకు నేర్పే విలువైన పాఠాలని తెలిపారు.
ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మీకు వివిధ రంగాలలోని ఉద్యోగ అవకాశాలను, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ ను, మరియు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకోవడానికి సహాయపడుతుందని, మీ భవిష్యత్తును సుస్థిరంగా నిర్మించుకోవడానికి, సరైన మార్గదర్శకత్వం, పట్టుదల, మరియు కృషి చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు మొదటి సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ

**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మల్లెల మడుగు మల్లికార్జున ఆలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద వినాయక స్వామి పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గణేష్ కమిటీ నిర్వాహకులు త్రిపురారు వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని బేతంపూడి గ్రామంలో ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న, మిర్చి, టమాట పంటలలో విత్తనాలు దగ్గర నుండి కోత కోసేంతవరకు రైతు పెట్టుబడి వివరాలు అమ్మగా వచ్చే లాభం గురించి, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వచ్చిన నీటి కుంట చేపల పెంపకానికి అయ్యే ఖర్చు వాటి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.



## త్రివేణిలో ముందస్తుగా గురుపూజోత్సవ వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో ముందస్తుగానే డా.సర్వేపల్లి రాధాకృష్ణణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు గురువులను సత్కరించి వారి ఆశిస్సులు పొందారు. మహనీయుల ఔన్నత్యాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగివుండాలని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా.గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభిలాషించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.





## గుండెపుడిలో వైభవంగా వినాయక నిమజ్జన ఊరేగింపు

### అలరించిన మహిళల కోలాట నృత్యలు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని గుండెపుడి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.గత తొమ్మిది రోజులుగా విశేష పూజలు అందుకున్న వినాయకుని విగ్రహాన్ని నిమజ్జన మహోత్సవ వేడుకలు గ్రామ పెద్దలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళల వినాయకుని పాటలకు కోలాట ఆడుతూ నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సొసైటీ డైరెక్టర్ కల్యాణపు నరేష్,కాంగ్రెస్ యువ నాయకులు దుద్దుకూరి సుమంత్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్ కుమార్,జవ్వాది వీరరాఘవులు,దుద్దుకూరి శ్రీనివాసరావు,గాదె కృష్ణయ్య, మద్దిబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన జియం కృష్ణయ్య

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈనెల ఒకటవ తేదీనాటికీ అర్హత కలిగిన వారికి కేడర్ స్కీం, టైం బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా ఇల్లందులో మొత్తం 13మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉండగా వారికి బుధవారం జియం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ప్రమోషన్ ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చ్, సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్స్ అందజేస్తున్నామని అందులో భాగంగా ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేశామన్నారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలనీ, తమవిధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని సంస్థకు మంచిపేరు తీసుకునిరావాలని తెలిపారు. అలాగే ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రామస్వామి, ఐఈడి గిరిధర్రావు, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, ఏరియా డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఏరియా సర్వే ఆఫీసర్ రామ్మూర్తి, ఏరియా క్వాలిటీ ఆఫీసర్ రాందాస్, జెకె5 సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, డిప్యూటీ (పర్సనల్) శ్యాంప్రసాద్, ఏరియా స్టోర్ నాగేశ్వరరావు, క్లర్క్ సుమలత తదితరులు పాల్గొన్నారు.



## గణేషుని శోభయాత్రపై ఎమ్మెల్యే కోరం సమీక్షా సమావేశం

**సత్యనారయణపురం దర్గా దగ్గర చెరువులో గణేషుని నిమర్జనానికి ఏర్పాట్లు**

**అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**

**రూట్ మ్యాప్, శాంతి భద్రతలపై పోలిస్ అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు**






**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోగల గణేష్ శోభాయాత్ర నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు, పోలీస్, గణేష్ ఉత్సవకమిటీ సభ్యులతో గురువారం ఉదయం పట్టణంలోని పురపాలకసంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే కొరం కనకయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్షించి ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఉత్సవ కమిటీ నుంచి పలు వినతులు స్వీకరించిన అనంతరం రూట్ మ్యాప్, శాంతిభద్రతల ఏర్పాట్లపై పోలీస్ అధికారుల వద్ద నుండి ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్యనారాయణపురంలో గల చెరువుకుంటను అధికారులతో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు దొడ్డా డానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, నాయకులు మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, గందె సదానందం, చెరుకుమల్ల శంకర్, గణేష్ ఉత్సవ కమిటిసభ్యులు కొల్లి సంజీవరెడ్డి, శ్రీను, అన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో లడ్డు పాటను లక్షకు పాడి దక్కించుకున్న బాలరాయుడు కుటుంబం..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించిన గణేష్ మండపంలో గురువారం జరిగిన వినాయకుడి లడ్డు పాటను బాల రాయుడు కుటుంబ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, బాల ముకుందం,బాల శ్రీనివాసరావు,బాల రవి,లు లక్ష రూపాయలకు పాడి స్వామి వారి లడ్డును దక్కించుకున్నారు. ఈ క్రమంలోనే గ్రామ పెద్దలు బచ్చు సత్యనారాయణ, దొడ్డా భాస్కరరావు,లు బాల రాయుడు కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం గణేష్ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు. గత తొమ్మిది రోజులుగా ఎంతో వైభవంగా జరిగిన గణేష్ నవరాత్రులలో స్వామివారికి ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొడ్డా సత్యనారాయణ, గణేష్ యూత్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న హేమంత్ కుమార్

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్న్యూస్)–** అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.జె. హేమంత కుమార్, 2024–25 తెలంగాణ రాష్ట్ర స్తాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సాధించారు. ఇప్పటి వరకు ఆయన 31 రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. దాదాపు 57 పరిశోదనా పత్రాలు ప్రచురించారు (రీసెర్చ్ పేపర్లు). వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఆయన 18 సంవత్సరాల సేవలో, ముఖ్యంగా 2017 నుండి 2023 వరకు మొత్తం 31 అవార్డులను అందుకొన్నారు. అందులో బెస్ట్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, బెస్ట్ సైన్ సిస్ట అవార్డ్, బెస్ట్ ఓరల్ ప్రెసెంటేషన్, పద్మశ్రీ, ఐ.వి.సుబ్బారావు రిట నేస్తం అవార్డు, ఇలా మరెన్నో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డులు పొందారు. వ్యవసాయ రంగంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి మిర్చి, ప్రత్తి మరెన్నో వ్యవసాయ పంటలు సాగు, యాజమాన్య పద్దతులపై విస్తారంగా వ్యవసాయ విస్తరణ సేవలు, వ్యవసాయ కళాశాలలో బోదనా,ఇప్పుడు పాలన చేస్తూ అందరికి సూర్తిదాయకంగా నిలుస్తున్నారు. తనతో పాటు తన చుట్టూ ఉన్న ప్రతి శాస్త్రవేత్త మరియు విద్యార్థిని విద్యార్థులు ఎప్పుడూ పురోగతి సాధించే దిశగా పయణించాలని కోరుకునే మహోన్నత వ్యక్తి డా. జె. హేమంత కుమార్ అని సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.



# యంగ్ బాయ్స్ మట్టి గణపయ్యకు 10 కేజీల డ్రైఫ్రూట్స్ విప్పపువ్వు లడ్డూ సమర్పించిన భక్తుడు

**భద్రాచలంలో 18 ఏళ్లుగా మట్టి గణపతితో నవరాత్రోత్సవాలు కొనసాగింపు**

**భక్తితో పాటు పర్యావరణం కాపాడటమే యంగ్ బాయ్స్ ఉద్దేశ్యం..**





**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్ర%ే% లో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మట్టి గణపయ్యకు 10 కేజీల విప్పలడ్డూను బోర పెద్దిరెడ్డి అనే భక్తుడు సమర్పించారు.. అనంతరం, గణపతి మహారాజుకు దూపదీపనైవేద్యలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాద్రి రామయ్య వనవాసం చేసిన ఈ ప్రాంతంలో వైకుంఠ రాముడికి అత్యంత ప్రీతిపాత్రనైనది కూడా విప్ప ప్రసాదమే అని పర్యావరణ రహిత విగ్రహంగా పేరొంది 18 అడుగుల మట్టి గణపయ్యకు వాటర్ కలర్స్ తో సుందరంగా కొలువై పూజలందుకుంటున్న గణపతి మహారాజుకు విప్పాపువ్వు డ్రైఫ్రూట్స్ లడ్డు అందించి మొక్కును తీర్చుకున్నానని భక్తుడు తెలిపాడు. బొజ్జ గణపయ్యకు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పి. శ్రీకాంత్ రెడ్డి, మల్లెల లోకేష్ కుమార్, సీరపు సాయి సంపత్ రెడ్డి, ఆకుల వెంకట్, బెల్లంకొండ పుష్పగిరిలు పాల్గొన్నారు.

**18 అడుగుల మట్టి మహా గణపయ్య...**

భద్రాచల పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సెంటర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వినూత్నంగా జరుగుతున్నాయి. ప్రతి యేటా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టిస్తూ గత 22 ఏళ్లుగా యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ ఉత్సవాలను నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని బొంబాయి ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 18 అడుగుల భారీ మట్టి మహా గణపయ్య విగ్రహం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

**ఆరోగ్యానికే కాదు.. భక్తికి, పవిత్రతకూ విప్పలడ్డూనే అతి ముఖ్యం...**

విప్పపూల లడ్డు...భద్రాచలం ఏజెన్సీలోని వస్తారంగా లభించే అటవీ ఉత్పత్తుల్లో విప్ప పువ్వు ఒకటి. గిరిజనులు సేకరించిన విప్పువ్వు ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే గాక అనేక అనారోగ్య సమస్యలను రూపుమాపే దివ్య ఔషధ గున్నాలన్న 10 కేజీల విప్పపువ్వు డ్రైఫ్రూట్స్ లడ్డూను తయారు చేసి గణపతి మండపంలో సమర్పించి భక్తిని చాటుకున్న బోర పెద్దిరెడ్డి అనే భక్తుడిని పట్టణ ప్రముఖులు ప్రశంసించారు.

# వినాయక వేడుకలలో కాంగ్రెస్ నాయకుల అన్న ప్రసాద వితరణ



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని అనంతారం గ్రామంలో వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా తొమ్మిదవ రోజు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరస్వామి మండపం వద్దకు విచ్చేసిన ప్రజల కొరకు నాయకులు కొర్సారమేష్, ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మండపం వద్దకు విచ్చేసిన చిన్నా,పెద్దలు, భక్తులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాల్వంచ పట్టణ సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఎం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** గత వారం రోజులుగా పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం నాయకులు సర్వేలు నిర్వహించారు.దీనిలో భాగంగా వీధిలైట్ల, పారిశుద్ధ్య, డ్రైనేజీ, ఇళ్ల స్థలాల, కోతులు, కుక్కల, రోడ్ల, కరెంటు మీటర్ల, మంచినీటి సమస్యలు మంచి కంటి నగర్ పాలకోయ తండా నవభారత్ గాంధీనగర్ ఏరియాలో గుర్తించడం జరిగింది. కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసీరామ్, కార్యదర్శివర్గ సభ్యులు కె సత్య, ఎస్ కె నిరంజన్, పట్టణ కమిటీ సభ్యులు బి క్రాంతి, బి మాధవి, శాఖ కార్యదర్శి వి పద్మ కుమారి, యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం





**గణేష్ నిమజ్జనం ఊరేగింపు సమయములో డీజేలు నిషాదం**

**గోదావరి నది తీరంలో పోలీస్ భారీ బందోబస్తు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం పట్టణంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం చేశామని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.శనివారం జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమం లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అల్లర్లు అపశృతులకు చోటు లేకుండ, విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అయన తెలిపారు.గోదావరి నది తీర ప్రాంతంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన ఘాట్ల వద్ద లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు.నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని ఆయన హెచ్చరించారు.జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న



**గణేశుని దీవెనలే మనకందరికీ శ్రీరామరక్ష**

**రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న గణేశుని అంకిత భావంతో పూజిస్తే ఇచ్చే దీవెనలు మనకందరికీ శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణం పరిధిలోని పలు గణపతి ఉత్సవాల మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని జగ్గు తండా,పాత పాల్వంచ,రామ్ నగర్,కాంట్రాక్టర్స్ కాలనీ,పాత పాల్వంచ గడియ కట్ట ప్రాంతాల్లో అన్నదానం జరిగాయి. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదానం ఎంతో పవిత్రమైనదని అన్నదానం చేస్తే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు, కందుకూరి రాము,సాదం రామకృష్ణ దారా చిరంజీవి,ఉండేటి శాంతి వర్ధన్,గంధ మల్ల రాజయ్య నిర్వాహకులు రెడ్డిమల్ల మణికంఠ, వేములపల్లి ప్రవీణ్, చందు,బర్ల అన్వేష్,కొండపల్లి నాగరాజు,రొంపల్ల శంకర్ రెడ్డి,బానోత్ ప్రతాప్,భీమా, అన్వర్, పార్వతి, శంకర్ అన్న, చావా శ్రీను, నాని, డిష్ ప్రసాద్, సకినాల రాము, గంటేటి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

# శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ముందస్తుగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి పదవిని అధిరోహించి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తామే అధ్యాపకులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపకులు బహుమతులను అందించారు. విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులను పుష్ప గుచ్ఛాలతో, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో, సుభాష్ నగర్ కూడలిలో, కొత్త గుంపు కూడలిలో, గుండాల తండాలో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుల్ని ఆయా గణేష్ మండలి కమిటీల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా గుండాల ఊర చెరువులో నిమజ్జనం చేశారు. రామాలయ ప్రాంగణంలో ఉన్న గణనాథుని చేతిలోని లడ్డు ను మండల కేంద్రానికి చెందిన చెన్నా రాంబాబు( గ్రామీణ వైద్యుడు) రూ.40016, గుండాల తండా లో ఉన్న గణనాథుని చేతిలోని లడ్డును జాటోత్ దేవా రూ.20,516 రూపాయలకు, సుభాష్ నగర్ కూడలిలో ఉన్న గణనాథుని చేతిలోని లడ్డును మద్దెబోయిన ఆదినారాయణ రూ. 17516 లకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గణేష్ మండలి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 200 మందికి కంటి ఆపరేషన్లు



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వా రి నేతృత్వంలో 'పుష్పగిరి కంటి అసుపత్రి' సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమైనవి. ఇందులో భాగంగా గురువారం 5వ బ్యాచ్ లో భాగంగా 41 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించే కార్యక్రమాన్ని భద్రాచలం మారుతి నర్సింగ్ కాలేజీ అధినేత డాక్టర్ కాంతారావు చేతుల మీదుగా ప్రారంభించారు... లయన్స్ క్లబ్ భద్రాచలం జోన్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు ప్రోగ్రామ్ చైర్మన్ గా ప్రారంభించినారు. ఈ సందర్భంగా కురిచేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కంటి ఆపరేషన్లకు సికింద్రాబాద్ వెళ్తున్న వారు మంచి కంటి చూపుతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ విద్యాప్రదాత నర్సింగ్ కాలేజ్ డైరెక్టర్ డా.ఎస్.ఎల్. కాంతారావు, డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ మాట్లాడుతూ అంధత్వ నివారణ కార్యక్రమం 1984 సంవత్సరంలో శ్రీనివాసరావు తండ్రి లేట్ కురిచేటి పాండురంగారావు భద్రాచలంలో ప్రారంభించినారని, నాటి నుండి నేటి వరకు వేలాది మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్లు లయన్స్ క్లబ్, ఆవోపా ద్వారా నిర్వహించడం జరిగిందని, వారి సేవలను అభినందించినారు. తండ్రి మాదిరిగానే కురిచేటి శ్రీనివాసరావు సైతం సేవలు అందిస్తున్నారని, మున్ముందు ఎక్కువ కార్యక్రమాలు చేపట్టాలని కోరినారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ భద్రాచలం బి.రాహుల్, సహాయ సహకారాలతో ఈ శిబిరములు నిర్వహించగలుగుతున్నామని, వారికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో 600 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికైనారని, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాద్లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం చేపడుతూ నేడు 5వ బ్యాచ్గా 41 మందిని ఆపరేషన్ నిమిత్తం పుష్పగిరి కంటి ఆసుపత్రికి సికింద్రాబాద్కు తరలించామని, ఇప్పటి వరకు 200 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి అవుతాయని డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలోడా.ఎస్.ఎల్.కాంతారావు, బఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, లయన్. కురిచేటి శ్రీనివాసరావు, లయన్, వై. సూర్యనారాయణ, లయన్. కమలా రాజశేఖర్, లయన్, నక్కా వెంకన్న, లయన్ యం. సిద్ధారెడ్డి, జి. రాజారెడ్డి, జి. సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని జిసిసి సెంటర్ బతుకమ్మ ఘాట్ వద్ద ప్రతిష్టించిన వరసిద్ధి వినాయకుని మండపం వద్ద గురువారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**గ్రామ గ్రామాన సీపీఐ జెండా ఎగరాలి**

**ఫారెస్ట్ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలి**

**రాష్ట్రానికి కేటాయించిన యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటుదామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రాంతంలో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలు ఎదురుకుంటున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీనీ మరింత విస్తరణకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రతి గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా గ్రామాల్లో కార్యకర్తలను ప్రజలను సిద్ధం చేయాలని కోరారు. పోడు సాగు దారుల పట్ల ఫారెస్ట్ అధికారుల కవ్వింపు చర్యలు తక్షణమే మానుకోవాలని, ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి పంటను ధ్వంసం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారులు వైఖరి మార్చుకోకుంటే ప్రతిఘటన పోరాటాలు తప్పవని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమై పంటలు సీజన్ నడుస్తున్న వ్యవసాయానికి సరిపడా యూనియన్ సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని తక్షణమే రాష్ట్రానికి కేటాయించిన పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ద్రుష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు, నాయకులు నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, మనేం వెంకన్న, వేములపల్లి శ్రీను, బానోత్ రంజిత్, కొంగర అప్పారావు, చందూలాల్, మాజీ సర్పంచ్ లు భూక్యా విజయ, హరి, రమేష్, మరియమ్మ, లచ్చిరాం, పోలబోయిన వెంకటేశ్వర్లు, నిట్ట అమృతరావు, జకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి పథకం పేదల సామజిక గౌరవానికి ప్రతిభింబం









**గూడులేని పేదలు ఉండకూడదనే దృఢసంకల్పంతో కృషిచేస్తున్నా**

**ప్రభుత్వ పెద్దలను నిలదీసి అభివృద్ధి నిధులు సాధిస్తున్నా**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**పేదలకు గౌరవప్రదమైన ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం**

**కేంద్రం సహకరించకపోయినా సంక్షేమపథకాలు అమలుచేసి తీరుతాం**

**కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తా**

**ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**

**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్ )–** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద వర్గాల సామాజిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని, పేదల సొంతింటి కల నెరవేరడంలో ఈ పథకం కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలంలో సుజాతనగర్, సింగభూపాలెం, గరీబీపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం సుజాతనగర్ రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో మంజూరిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే దృఢ సంకల్పంతో అక్రమాలకూ తావులేకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి మొదటిదఫా ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి గృహవసతి కల్పిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి నిధుల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అనునిత్యం శ్రమిస్తున్నానని, నిధులకోసం ప్రభుత్వాన్ని ఎదురించడానికైనా వెనుకాడబోనన్నారు. నాలుగు పంచాయతీల పరిధిలో 136మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిపత్రాలు అందించడం జరిగిందని, రూ.60లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా చుంచుపల్లి మండలంలోని ధన్బాద్, అంబేద్కర్ నగర్, రాంపూర్లో నిర్మించిన జిపి కార్యాలయాలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లక్ష్మీదేవిపల్లిలో రూ.24లక్షల వ్యయంతో నిర్మించిన జిపి కార్యాలయం మీటింగ్ హాల్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా విద్యానగర్, సారయ్య కాలనీల ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.70లక్షలతో వాటర్ ట్యాంక్, నూతన పైప్ లైన్ నిర్మాణం, పైపులైన్ల పొడగింపు పనులకు శంకుస్థాపన, విద్యానగర్లో రూ.5.22కోట్ల ఎల్డబ్ల్యూఈ నిధులతో నిర్మించిన భవనంలో నర్సింగ్ కళాశాలను ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగిందని కూనంనేని తెలిపారు. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన ఇండ్లు నిర్మించడమే లక్షంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సొంత ఇల్లు పేదకుటుంబాల కల అని, ఆ కళను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని, కేంద్రం నుంచి ఆశించినంత సహాయం అందకపోయినప్పటికీ పక్కాగృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు నిర్విరామంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తానని పేరొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులునాగ సీతారాములు, ఆళ్ల మురళి, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కూచిపూడి జగన్, రజాక్, పూనెం శ్రీనివాస్, చింతలపూడి రాజశేఖర్, చీకటి కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, వట్టికొండ మల్లికార్జునరావు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు, తహసీల్దార్లు కృష్ణప్రసాద్, శిరీష, కృష్ణ, ఎంపిడివోలు భారతి, అంకుబాబు, శుభాషిణి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పిఆర్ ఏఈ శివలాల్, నవీన్, రామకృష్ణ, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే కూనంనేని కృషి

### అభివృద్ధి పనులకు ఎంపీ రామ సహాయం రఘు రామ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే కూనంనేని. సాంబశివ రావు శంకుస్థాపనలు.

### విద్యానగర్లో మంచినీటి పైప్లైన్ ఎక్స్టెన్షన్ కోసం శంకుస్థాపన

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** పారిశ్రామి కేంద్రాలుగా ఉన్న కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు అభివృద్ధితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులకు శాసనసభ్యులు కూనమినేని సాంబశివరావు ఎంతగానో కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. అయితే చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో విస్తరించి ఉన్న పలు ప్రాంతాల ప్రజలకు మంచినీటి సౌకర్యం అందించేందుకు మిషన్ భగీరథ పైప్ లైన్ విస్తరణకు ఎమ్మెల్యే కూనమితో పాటు ఎంపీ శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యానగర్ ప్రాంతంలో గల సారయ్య కాలనీలో



మంచినీటి ట్యాంకును నిర్మించేందుకు, పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టినట్లు కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సిపిఐ 3టౌన్ ఏరియా కార్యదర్శి మహమ్మద్. యూసుఫ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎస్ కే . సాబీర్ పాషా, చుంచు పల్లి కార్యదర్శి వాసిరెడ్డి. మురళి, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, 1టౌన్ పట్టణ కార్యదర్శి. వెంకటేశ్వర్రావు, సహాయ కార్యదర్శులు బోయిన. విజయ్, చారీ, పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల. శ్రీను, ఇతరు నాయకులు పాల్గొన్నారు.

# బొడ్రాయి సెంటర్లో ఘనంగా గణనాథుడి నిమజ్జనం వేడుకలు







**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని మర్కోడు బొడ్రాయి సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద గణనాథుడు తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అత్యంత పూజలు అందుకున్న గణేశుడు లడ్డు వేలం పాటలో తాళ్లపల్లి నవీన్ సునీత దంపతులు రూ 20,600 తాళ్లపల్లి శ్రావణ్ రాధిక దంపతులు రూ 15,016 కలుశాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుడు విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుము గ్రామాల్లో శోభయాత్ర నిర్వహించి ఎర్ర చెరువులోని గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు తాళ్లపల్లి రామ్మూర్తి,బూర్ణ రాంబాబు, తాళ్లపల్లి నాగేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత పట్వారి రామయ్య మృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-,** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తిరుకొల్లూరి రామయ్య (పట్వారి రామయ్య) (90) గురువారం మండల కేంద్రంలో మృతి చెందారు. 1977 నుండి 1984 వరకు ఆయన పట్వారిగా గుండాలలో విధులు నిర్వర్తించారు. తదనంతరం కూడా ఈ ప్రాంత ప్రజలకు సేవలందించారు. ఇతను భూమి కొలతల్లో భూమి పత్రాల రాయటంలో దిట్ట 1977 నుండి పట్వారిగా గ్రామంలో ఉంటూ ప్రజలకు రెవిన్యూ శాఖకు మధ్య వారధిగా పనిచేశారు. మొదటినుండి కాంగ్రెస్ వీరాభిమానిగా ఉంటూ మొదటి నుండి చివరి శ్వాస విడిచే వరకు నిబద్ధతతో అదే కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. నిజాయితీకి మారుపేరుగా ముక్కుసూటి మనస్తత్వం ఉన్న పట్వారి రామయ్య ఎంతటి వారినైనా అన్యాయాన్ని నిర్భయంగా చెప్పే ధైర్యం గల ధైర్య సాహసి. పట్వారితో పాటు గుండాల గ్రామాభివృద్ధిలో కూడా తన వంతు పాత్రను నిర్వహించారు. గుండాల మండలం ఏర్పాటుతో పాటు విద్యుత్, రహదారులు ఇతర సమస్యల పరిష్కారంలో గ్రామంతో పాటు తన పాత్రను ముందు వరుసలో ఉండి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో గ్రామస్తులతో పాటు పట్వారి రామయ్య గుండాల హైస్కూల్ రావడానికి ప్రధాన పాత్ర పోషించారు. ఇటు పట్వారిగా అటు గ్రామాభివృద్ధిలో తన పాత్రను పోషిస్తూ గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన మృతితో గుండాల మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సంతాపాన్ని తెలియజేసి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గణేష్ మండపాలను సందర్శించిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ లోని 5 ఇంక్లైన్ ఎస్.ఎన్.పి సి కార్యాలయంలో, రుద్రంపూర్ ఎన్సి క్వార్టర్స్ ఆఫీసర్స్ కాలనీ, నాలా ఏరియా ధన్బాద్ ఏరియా, కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్, రామవరం నెహ్రూ బస్తి, పెనగడపలలో ఉన్న గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి గణేష్ మండపాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ అందరూ బాగుండాలని, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పూజా కార్యక్రమలలో పాల్గొని, దేవుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాల తో,అష్టఐశ్వర్యాలతో, ప్రశాంత జీవనం కొనసాగించాలని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. హాఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, ఉద్యోగులు, అధికారులు, అలాగే నాలా ఏరియాలోని బస్తివాసులు భక్తులు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులుహాతదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించాలి

### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాకు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డిని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డిని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కను బహుకరించారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఉన్న సదుపాయాలతో పాటు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించడం మూలంగా గిరిజన జిల్లా అయిన భద్రాద్రి జిల్లా నుండి ఎక్కువ మంది క్రీడాకారులు రాష్ట్రానికి,దేశానికి ప్రాతినిధ్యం కల్పించే అవకాశం కలుగుతుందని కోరారు. ప్రతీ జిల్లా కేంద్రంలో 50ఎకరాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్నటువంటి జాతీయ స్థాయిలో,అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన,ప్రాతినిధ్యం వహించిన వారిని గుర్తించి వారికి ఔట్ స్టాండింగ్స్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తద్వారా ఎక్కువ మంది క్రీడాకారులు జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందని కోరినట్టు తెలిపారు.

# ఎడ్యుకేషన్ పాలసీ కమిటీలో ముస్లింలకు స్థానం కల్పించాలి

### మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ పాలసీ కమిటీలో ముస్లిం వర్గాలకు చెందిన విద్యావంతులకు కూడా స్తానం కల్పించాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా గురువారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ విద్యా విధానాన్ని అమలు చేయడంలో, ఉద్యోగ అవకాశాలు, విద్యా నైపుణ్యం, డిజిటల్ విద్యా విధానం, కొత్త ఆవిష్కరణలు వంటి పలు అంశాలు అధ్యయనం చేయడానికి చైర్ పర్సన్ తో పాటు 6 గురు సభ్యులను నియమించగా, ముస్లిం వర్గానికి చెందిన వారికి ఒక్కరికి కూడా స్థానం దక్కలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14 శాతం ముస్లిం జనాభా ఉండడం, అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ద్వితీయ భాషగా ఉర్దూ చలామణి అవుతుండడంతో రాష్ట్రంలోని ముస్లిం విద్యావంతులకు అవకాశం కల్పిస్తే, మారుతున్న స్థితిగతులకు అనుగుణంగా, ముస్లిం సమాజం కూడా సాంకేతిక లక్ష్యాలను అధిగమిస్తుందని అభిప్రాయపడ్డారు. ముస్లీం సమాజం ముందుకు పోవాలంటే ముస్లిం విద్యావంతులకు ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ లో అవకాశం కల్పిస్తే తద్వారా రాష్ట్ర ముస్లిం యువకు దోహదకారి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

### దండాబత్తుల నరేష్



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ పరిధిలోని వినాయకచవితి వేడుకలలో భాగంగా దండాబత్తుల వారి వీధిలో కొలువుతీరిన మహా గణపతి ఆలయం వద్ద నిర్వహించబడిన అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను డిఎన్ కే యూత్ అధ్యక్షుడు, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండా బత్తుల నరేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు జరిపినా,తను ఎటువంటి అడుగులు వేసిన తనతోనే,తన వెన్నంటే ఉన్న ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని తెలియచేశారు.

# వృద్ధులు, వితంతువులకి బట్టలు పంపిణి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని ది కాలేజి ఆఫ్ టెక్నల్ బీషో ద్రి కొత్తగూడెం జె.బి.ఆర్.సి. మంచి కంటినగర్ వారు వృద్ధులు, వితంతువులకి బట్టలు గురువారం పంపిణి చేశారు. జాయింట్ డైర్బెక్, లాజరస్ ప్రసన్న బాబు జన్మదినం సందర్భంగా, ఆలిండియా ట్రాకృష్టియన్ కమిటి ఆదీనంలో పాల్వంచలోని గట్టయిగూడెం వారలక్ష్మి హాల్ లో 80 మంది వృద్దులకు, వితంతువులకు శాంపూరి జయనాగభూషణం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కమిటీ. ప్రసిడెంట్ విశాలక్షి జోయల్ గా తెలంగాణ కమిటి జనరల్ సేక్రటరి రత్నకుమారి, జాయింట్ సెక్రెటరి, కృపా ఉపెందర్, ఏక్సుకూటర్ మెంబర్.కె.జయనాగభూషణం, విల్సన్ బాబు, రవి, విజయ్, మహేంద్ర, సుదాకర్, జ్యోతి, రాజశేకర్, సునిత దేవి, హిమబిందు, ఉదయ్ బాస్కర్ దేవరాజు, దేవదానం. రోజు, జి.రాణి, కొండలరావు, తదితరులు పాల్గోన్నారు.

# నూతన డైరెక్టర్‌ను స్వాగతించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో నూతనంగా డైరెక్టర్ (ఈ అండ్ఎం ) గా నియమితులైన మోకాళ్ళ తిరుమలరావును ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం గురువారం ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రాబోవు కాలంలో సింగరేణి ద్వారా కొత్త మైన్స్, సోలార్ ప్రాజెక్టులు, ప్రారంభించాలని, మైన్స్, డిపార్ట్మెంట్లలో కొత్త ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దీనికి ఐఎన్టియుసి యూనియన్ ద్వారా సహాయ సహాకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు భీముడు, ఎం.కొమురయ్య, మెంగని అశోక్, సీతారామరాజు,



కాసర్ల సమ్మయ్య, గోపుకుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి.సత్తార్ పాష, కె.నటరాజ్, ఎం.మల్లికార్జున్, కలవాల శ్రీనివాస్, కాగితం కృష్ణ, బాలు, సీతారాం, సందీప్, క్రాంతికుమార్, గుత్తుల నవీన్, కే.సత్యనారా యణ, పవన్, డి.ఎల్.ఆర్.నాయకులు జెట్టి మోహన్, ప్రదీప్, సతీష్, రాము, కే.సురేష్, ఎం.శ్రీనివాస్, జె వినోద్, సిహెచ్.రాజు, వీ.పరమేష్, నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును పరిచయం చేసిన గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

### తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ కూలి లైన్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు తెజోనాధ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి ప్రధానోపాధ్యాయులు తేజునాథరెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ మునిగ సుజాత పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తిరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తెజోనాధ్ మాట్లాడుతూ బావి భారత పౌరులను తయారు చేసే నిత్య శ్రామికులు నిరంతర జ్ఞానప్రదాతలు ఉపాధ్యాయులు అని అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి మాట్లాడుతూ భారత రాష్ట్రపతి, గొప్పతత్వవేత్త విద్యావేత్త, అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జ్ఞాపకార్థం అయిన పుట్టినరోజున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా పాటిస్తారని తెలిపారు. భవిష్యత్తును పరిచయం చేసిన గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ సుజాత మాట్లాడుతూ సమాజంలో అమ్మా,నాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయు ఉపాధ్యాయులను శాలవతో సత్కరించారు. రుక్మాంధర్ బండారి, సుజాత, విద్యార్థిని విద్యార్థులు వారి గురువులందరికీ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి. తేజో నాథరెడ్డి, రుక్మాంగదర్ బండారి, ఛైర్మెన్ మునిగ సుజాత, ఉపాధ్యాయులు లాల్ సింగ్ లాల్, హరిబాబు,రామస్వామి, రామారావు,దేవిలాలు రామారావు, ఉపాధ్యాయుని శ్వేత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ ధైర్యం పోటీ భావన పెంపొందిలా చేస్తాయి : ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ )–** మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ట్రైబుల్ వెల్ఫేర్ కళాశాలలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల అండర్ 14, 15, 16, 17 విభాగాల ఆటల పోటీల ముగింపు కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ ధైర్యం పోటీ భావన పెంచుతాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లోను ప్రతిభ కనబరిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని గెలిచినవారు ఆనందించాలని ఓడినవారు నిరుత్సాహపడక మరింత కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభతో భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయిలలోనూ పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మీ, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాన్ని నియోజకవర్గప్రజలు సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలి

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** గణపతి నవరాత్రులు ముగిసిన నేపథ్యంలో గణేష్ నిమజ్జనాన్ని ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో సంతోషకరంగా జరుపుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. ఈ మేరకు వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఓ ప్రకటన విడుదల చేసిన ఆమె మాట్లాడుతూ..వినాయక నవరాత్రి వేడుకలను ఇల్లందు నియోజకవర్గవ్యాప్తంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారని ఆ విశ్వేశ్వరుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండి అందరికీ కలిసిరావాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా నేడు జరిగే నిమజ్జన ప్రక్రియను సైతం భక్తులు, ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో యువత నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కలిసిమెలిసి సోదరభావంతో నిర్వహించుకోవాలని, చెరువులు, కుంటల వద్ద మిక్కిలి జాగ్రత్తగా ఉండాలని, చెరువువద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తొందరపడవద్దని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలియజేశారు.

# మాజీ జెడ్పిటిసి పైడి,కొయ్యల అచ్యుతరావు లను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** వినాయక చవితి సందర్భంగా గత వారం రోజులుగా ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో జరుగుతున్న గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం మాజీ జెడ్పిటిసి, ఉమ్మడి జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతారావు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి, కొయ్యల అచ్యుత రావు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ ఉద్యోగినిపై దాడి ఘటనలో 5గురు వ్యక్తులపై కేసు నమోదు

### దర్యాప్తును వేగవంతం చేసిన ఎస్సై బాదావత్ రవి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు అటవీ రేంజ్ పాపకొల్లు బీట్– బీ పరిధిలోని రాసగానిగుట్ట కంపార్ట్మెంట్ నెంబర్ 31 ప్రాంతంలో గత నెల ఆగస్టు 29న ఫారెస్ట్ బీట్ మహిళా అధికారిణి కొలిచలం విజయలక్ష్మిపై దాడి చేసిన ఘటనలో ఐదుగురు వ్యక్తులపై జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి కేసు నమోదు చేసారు.ఎస్సై బాధావత్ రవి వివరాలను వెల్లడించారు. బీట్ అధికారిణి విజయలక్ష్మి,ప్లాంటేషన్ వాచర్ తేజావత్ రాము విధులు నిర్వహిస్తుండగా అట్టి ప్రాంతంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మారుజాతి మొక్కలను నరికి వేసి ఉండడాన్ని గమనించారని,ఆ ప్రదేశం ఫారెస్ట్ కవర్ రేంజ్ పాయింట్ ఉందని,అట్టి ప్రదేశంలో మొక్కలు నాటమని ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,వాచర్ కలిసి మొక్కలు నాటుతుండగా..మొక్కలు నాటుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎలకలోడ్డు గ్రామానికి చెందిన మడి సీతారాములు, మడి ప్రవీణ్, మడి ముత్తమ్మ లు అచ్చటకు వచ్చి మొక్కలు నాటడానికి వీల్లేదని,గుత్తి కోయల తెగ వ్యక్తులు ఇలానే చెట్లను నరికి సాగు చేసుకుంటారని,మీరు అడ్డు చెబితే మీ సంగతి చూస్తామని, మిమ్ముల్ని చంపుతామంటూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేసారని పేర్కొన్నారు. మొక్కలు నాటకుండా అడ్డగించి, విధులకు ఆటంకం కలిగించినారని, పక్కనే ఉన్న గుత్తి కోయ తెగకు చెందిన మహిళ మడివి ఈడిమా ను రెచ్చగొట్టి, ఫారెస్ట్ బీట్ అధికారిణి పై దాడికి ఉసిగొల్పినాడని, గుత్తి కోయ మహిళ రాయితో బీట్ అధికారిణిని గట్టిగా కొట్టి,జుట్టు పట్టుకొని లాగి కింద పడేసిందని,తమ వాచర్ ఫోన్ లో వీడియో చిత్రీకరిస్తుంటే, వారంతా వాగు దాటి పారిపోయారని, కొంత సమయానికి బచ్చల నరసమ్మ అనే మహిళ ఎఫ్బిఓ వద్దకు వచ్చి దురుసుగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో దూషించి చంపుతానని బెదిరించినదని తెలిపారు. అటవీ శాఖ వారి అనుమతి లేకుండా అటవీ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి రూ 15 వేల విలువ చేసే చెట్లను నరికి పత్తి పంట సాగు చేసుకుంటూ అనుమతి లేకుండా పంటలు వేశారని ప్రశ్నించినందుకు,తమను అసభ్య పదజాలంతో దుశించి,రాళ్లతో కొట్టి గాయపరిచి మొక్కలు వేయనీయకుండా తమ విధులకు ఆటంకం కలిగించి ప్రశ్నిస్తే చంపుతామని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసిన మడి సీతారాములు, ప్రవీణ్, ముత్తమ్మ, ఈడిమా, నరసమ్మలపై చట్టరీత్య చర్య కొరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కొలిచలం విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

## గురుకులాల సొంత భవనల నిర్మాణానికి స్థలాలను ప్రభుత్వమే గుర్తించాలి

**సమస్యల వలయంగా గురుకులాలు**

**గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలోని గురుకుల పాఠశాల, కళాశాలలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనీ గురుకులాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాం నుండి ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లోనే నడుస్తున్నప్పటికీ ఇంకా ప్రభుత్వం దృష్టి సారించకపోవడం ప్రభుత్వం వైఫల్యం అని అన్నారు. ప్రతిష్టాత్మకంగా గురుకుల విద్యాలయాలు ఉన్నాయని హంగు ఆర్భాటాలు చేసే ప్రభుత్వ ఉన్నత అధికారులు సమస్యల నిలయంగా మారిన గురుకులాలను పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సౌకర్యాల లేమితో ఇబ్బందులకు గురవుతున్నారని, గత 10 ఏళ్ళ కాలంలో గురుకులాలు సొంతభవనాలకు విద్యార్థులు శారీరకంగాని, మానసికంగా గాని అభివృద్ధి అవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి పాఠశాల కళాశాల వాతావరణమే అవసరమవుతాయని, అవసరమైన వస్తువులన్నీ అద్దె భవనాల్లో లేకపోవడం వల్ల గురుకుల విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. వానకు వలవల, ఎండకు విలవిలా ఆడుతూ బాత్రూమ్స్ మరుగుదొడ్లు అవసరమైన మొత్తంలో లేకపోవడం విద్యార్థులు విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలకు సొంత భవనాలను నిర్మించి గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించి విద్యార్థి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ప్రభుత్వమే గురుకులాలకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను అన్వేషణ చేసి తక్షణమే గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పై దృష్టి సారించి, సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ జిల్లా సమితి సభ్యులు రాజు కమల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12 ఛలో ప్రజా భవన్ కు కదిలి రావాలి

**జేఏసీ నాయకుల పిలుపు.**

**సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారం.**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారూ. జేఏసీ నాయకులు భూక్యా రమేష్, గుడెల్లి యాకయ్య మాట్లాడారు. గురువారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి రూ 20వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భాస్కర్ , విజయ్ గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ**

**చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని పిలుపునిచ్చిన సీఎండీ**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జె కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం.

## రైతులను వేధిస్తున్న యూరియా కొరత





**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్ ) -** మండలంలో యూరియా అందక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు సరిపడ యూరియా దొరక్క అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు ధరలు ఇష్టానుసారంగా పెంచేసి అమ్ముతుండటంతో రైతులకు భారం తప్పడం లేదు. ప్రస్తుతం ఖరీఫ్ లో వరి పంట సాగు చేసే రైతులకు ఎరువుల కొరత ముఖ్యంగా యూరియా కోసం నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు కావాలంటే ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తుంది. యూరియా కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. యూరియా నిలువ వచ్చిన రోజు సాయంత్రంలోపు పూర్తిగా అయిపోతుంది. తిరిగి నిలువ రావడానికి 5 లేదా వారం రోజుల సమయం వేచి ఉండాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా అందక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు సరిపడ యూరియా దొరక్క అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు కావాలంటే ప్రైవేటు దుకాణాలను ఆశ్రయించాల్సి వస్తుంది. యూరియా కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. యూరియా నిలువ వచ్చిన రోజు సాయంత్రంలోపు పూర్తిగా అయిపోతుంది. తిరిగి నిలువ రావడానికి 5 లేదా వారం రోజుల సమయం వేచి ఉండాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వరి పంట సాగుచేసే రైతులకు యూరియా కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతన్నలు అంటున్నారు.

**యూరియా కొరత లేదు**

చరవాణి ద్వారా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించగా మండలంలో యూరియా కొరత లేదనీ యూరియా అవసరం మేరకు పంపిణీ చేస్తున్నాం. రైతులు యూరియాను అవసరం మేర కంటే అధికంగా వినియోగిస్తున్నారు. యూరియాను అవసరం మేరకు మాత్రమే ఉపయోగిస్తే ఉపయోగకరంగా ఉంటుందని ఎరువుల కొరత రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.